నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

అల్లూరి జిల్లాలో లొంగిపోయిన మావోయిస్టులు

అమరావతి, జూన్ 28: మావోయిస్టు మిలీషియా సభ్యులు, సానుభూతిపరుల దళాలు లొంగిపోయాయి. దాదాపు 60 మంది పెదబయలు మావోయిస్టు కమిటీ సభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ఎనిమిది మంది మహిళలు ఉన్నారు. వీరి నుంచి నగదుతోపాటు ల్యాండ్‌మైన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాలను డీఐజీ హరికృష్ణ మీడియాకు వెల్లడించారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో మావోయిస్టు మిలీషియా సభ్యులు పోలీసులు ఎదుట లొంగిపోయారు. మొత్తం 60 మంది లొంగిపోగా.. వీరిలో కోరుకొండ ఏరియా మావోయిస్టు సభ్యులు 33 మంది, మిలీషియా సభ్యులు 27 మంది ఉన్నారు. వీరిలో 8 మంది మహిళలు. వారి నుంచి రూ.39 లక్షల నగదు, ల్యాండ్ మైన్లు స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టు చేసిన వారిలో పెదబయలు, కోరుకొండ ఏరియా కమిటీ సెక్రెటరీ రామకృష్ణ అలియాస్ అశోక్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అశోక్ దాదాపు 124 వివిధ విధ్వంసక కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు పోలీసు రికార్డులు చెప్తున్నాయి. ఆంధ్ర-ఒడిశా సరిహద్దుల్లో ఆయుధ డంపులను కూడా స్వాధీనం చేసుకున్నట్లు డీఐజీ తెలిపారు. లొంగిపోయిన వారికి పునరావాసం కల్పిస్తామని, వారిపై ఉన్న రివార్డును వారికే అందేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

హైదరాబాద్ బుధవారం 29-6-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 265 పేజీలు:6 వెల: రూ.1/-

టీ హబ్ నేషనల్ రోల్‌మోడల్: సీఎం కేసీఆర్

హైదరాబాద్, జూన్ 28:టీ హబ్ నేషనల్ రోల్ మోడల్ అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ స్టార్టప్ పాలసీ స్పష్టంగా ఉందని వెల్లడించారు. టీ హబ్ కొత్త ఫెసిలిటీ సెంటర్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం ప్రారంభించారు. టీ హబ్-2 ప్రాంగణాన్ని పరిశీలించారు. టీ హబ్ ఫెసిలిటీ సెంటర్ ప్రత్యేకతలను అధికారులు సీఎం కేసీఆర్‌కు వివరించారు. యూనికార్న్ వ్యవస్థాపకులు, ప్రముఖ అంకుర సంస్థల ప్రతినిధులను ముఖ్యమంత్రి సన్మానించారు. సీఎం కేసీఆర్‌తో అంకుర సంస్థ ప్రతినిధులు సెల్ఫీలు దిగారు.

ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ, టీ హబ్ స్థాపించాలనే ఆలోచనకు ఎనిమిదేళ్ల కిందే అంకురార్పణ జరిగిందన్నారు. ప్రపంచంలో యువ భారత్ సామర్థ్యాన్ని తెలుపాలని టీ హబ్ ప్రారంభించినట్లు చెప్పారు. 2015లో మొదటి దశ టీ హబ్‌ను ప్రారంభించామని వెల్లడించారు. ఏడేళ్ల తర్వాత టీ హబ్ రెండో దశ ప్రారంభించడం గర్వకారణంగా ఉందన్నారు. ఏడేళల్లో టీహబ్ ద్వారా 1200 అంకురాలకు సహకారం అందించినట్లు చెప్పారు. మన ఆర్థిక వ్యవస్థకు అంకురాలు దోహదం చేస్తాయని సీఎం కేసీఆర్ తెలిపారు. టీ హబ్‌ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నందుకు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌తోపాటు అధికారులను అభినందించారు.

దేశవ్యాప్తంగా అనేక స్టార్టప్ కంపెనీలకు టీ హబ్ ఊతమిస్తుందని సీఎం కేసీఆర్ తెలిపారు. హైదరాబాద్‌ను స్టార్టప్ క్యాపిటల్‌గా రూపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచంలో హైదరాబాద్ ఉత్తమ నగరమని తెలిపారు. తెలంగాణ.. స్టార్టప్ స్టేట్ ఆఫ్ ఇండియాగా ఉండబోతుందన్నారు. యువ వ్యాపారవేత్తలను తయారుచేయడమే టీ హబ్ లక్ష్యమని వెల్లడించారు. స్టార్టప్‌లకు ప్రభుత్వమే ప్రోత్సహించడం తెలంగాణలోనే ప్రారంభమైందన్నారు. స్టార్టప్‌ల ద్వారా అపారమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. మన ఆర్థిక వ్యవస్థకు అంకురాలు దోహదం చేస్తాయన్నారు. టీ హబ్‌లో ఇప్పటికే చాలా కంపెనీలు తమ ప్రొడక్టులను ప్రారంభించాయని పేర్కొన్నారు. సక్సెస్‌ఫుల్ స్టార్టప్ కంపెనీల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందని సీఎం కేసీఆర్ తెలిపారు.

టీ హబ్ -2ను ప్రారంభించిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, జూన్ 28: టీ హబ్ కొత్త ఫెసిలిటీ సెంటర్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. టీ హబ్-2 ప్రాంగణమంతా కేసీఆర్ కలియ తిరుగుతున్నారు. టీ హబ్ ఫెసిలిటీ సెంటర్ ప్రత్యేకతలను అధికారులు సీఎం కేసీఆర్‌కు వివరిస్తున్నారు. కేసీఆర్ వెంట ఐటీ మంత్రి కేటీఆర్, డీజీపీ మహేందర్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి జయేశ్ రంజన్‌తో పాటు పలువురు ఉన్నారు. దేశ, విదేశాలకు చెందిన వివిధ రంగాల ప్రముఖులు టీహబ్-2 ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

పనితీరులోనే కాదు.. భౌతికంగానూ హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోనే ఎంతో ప్రత్యేకత కలిగిన భవనంగా టీ హబ్ 2.0 నిలుస్తోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నిర్మాణ శైలితో పాటు అత్యంత విశాలమైన 5 రోల్ల కూడలిలో కొత్తగా రూపుదిద్దుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని సుమారు రూ.276 కోట్లతో అత్యాధునిక డిజైన్‌తో సౌండ్ విచ్ ఆకారంలో దీన్ని నిర్మించారు. టీ హబ్ నుంచి 5 మార్గాల్లో వెళ్లేందుకు 100 అడుగుల నుంచి 120 అడుగుల రహదారులను నిర్మించారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రమాణం

హైదరాబాద్, జూన్ 28: తెలంగాణ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మంగళవారం గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, ఉజ్జల్ భూయాన్‌తో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హాజరై రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేసిన జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఇప్పటివరకు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సతీశ్‌చంద్రశర్మను ఢిల్లీ హైకోర్టు సీజేగా బదిలీ అయ్యారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని కొలీజియం మే 17న చేసిన సిఫారసును రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇటీవల ఆమోదించగా.. గతవారం కేంద్ర న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేసింది. అసోంకు చెందిన జస్టిస్ ఉజ్జల్ భూయాన్ 2011 అక్టోబర్ 17న గువాహాటి హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2013లో పూర్తిస్థాయి న్యాయమూర్తి అయ్యారు.

2019 అక్టోబర్ 3న బాంబే హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2021 అక్టోబర్ 22న తెలంగాణ హైకోర్టుకు బదిలీపై వచ్చారు. ఆయన తండ్రి సుచేంద్రనాథ్ భూయాన్ సీనియర్ న్యాయవాది. అసోం అడ్వొకేట్ జనరల్‌గా కూడా పనిచేశారు. జస్టిస్ ఉజ్జల్ భూయాన్ 1964 ఆగస్టు 2న గువాహటీలో జన్మించారు. అక్కడి డాన్ బాస్కో ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్య, కాటన్ కాలేజీలో ఇంటర్, దిల్లీలోని కిరోరీ మాల్ కాలేజీలో డిగ్రీ చేశారు. గువాహటీ ప్రభుత్వ న్యాయ కళాశాలలో ఎల్ఎల్‌బీ, గువాహటీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ఎం చేశారు. 1991 మే 20న అసోం న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు.

పండుగలా రైతుబంధు.. తొలిరోజు 19.98 లక్షల మందికి అందిన రూ.586కోట్ల సాయం

హైదరాబాద్, జూన్ 28: రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. సీఎం కేసీఆర్ ఆడిన మాట మేరకు రైతులకు మేలు చేసే రైతుబంధు పథకం 9వ విడత రైతుల దరి చేరింది. వ్యవసాయం పండగ చేసేందుకు కంకణబద్ధులైన సీఎం కేసీఆర్ కల ఫలిస్తోంది. రైతాంగానికి పెట్టుబడి సాయంతో స్వర్ణయుగానికి పునాది పడింది. సన్నకారు రైతులకు ఇకపై పంటసాగుకు వడ్డీ వ్యాపారులను, మనీలెండర్స్‌ను ఆశ్రయించే దుస్థితికి చరమగీతం పడింది. కాల్‌మనీ వ్యాపారుల కబంధ హస్తాలనుంచి రైతాంగాన్ని విముక్తం చేసేందుకు తెలంగాణ సర్కార్ దేశంలోనే చారిత్రాత్మకంగా అందిస్తున్న రైతుబంధు 9వ విడత నగదు జమ మంగళవారం ఆరంభమైంది. తద్వారా రాష్ట్రంలోని 1.53కోట్ల ఎకరాల్లో సాగుతో పచ్చగా కళకళలాడేందుకు సర్కార్ సాయం ఊతంగా నిల్వనుంది. తొలివిడతగా రైతుబంధు సాయంకింద మంగళవారం ఎకరం లోపు రైతులకు ఖాతాల్లో నిధులను జమ చేసింది. వానాకాలం సీజన్‌లో రూ. 7508 కోట్లను చెల్లించనుంది.

ఈరోజు (మంగళవారం) ఉదయం 11 గంటలనుంచే రైతుబంధు నిధుల అందజేత ప్రారంభమైంది. తొలిరోజు ఎకరం లోపు విస్తీర్ణం ఉన్న రైతులకు రైతుబంధు సాయం జమ చేయగా, బుధవారంనుంచి వరుసగా రైతుల ఖాతాల్లో నగదు జమ కానుంది. 68.94లక్షల మంది రైతాంగానికి వరుస క్రమంలో నిధులు అందనున్నాయి. ఈ దఫా కొత్తగా 3.64లక్షల మంది కొత్త రైతులు రైతుబంధును అందుకుంటున్నారు. రైతుబంధు ఖాతాలో 1.5లక్షల ఎకరాల వ్యవసాయ భూమి వచ్చి చేరింది. మంగళవారంనాడు 19.98 లక్షల మంది ఎకరంలోపు భూమి కల్గిన రైతులకు రూ.586.65కోట్లను ప్రభుత్వం వారివారి ఖాతాల్లో జమ చేసింది. ఈ నేపథ్యంలో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. 11.73లక్షల ఎకరాలకు రైతుబంధు సాయం తొలిరోజు అందింది. దీంతో సాగు పనులు జోరందుకోనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వానలు కురుస్తుండటం, ప్రభుత్వం పెట్టుబడి సాయం అందజేత ఆరంభించడంతో ఇక రైతాంగం పొలాం బాట పట్టనుంది. రూ.7508 కోట్ల నిధులను ప్రభుత్వం కోటి 53లక్షల 44వేల 486 ఎకరాలకు అందిస్తోంది.

పీవీకి భారతరత్న ఇవ్వాలి : మంత్రి తలసాని

హైదరాబాద్, జూన్ 28: తన పరిపాలనా దక్షతతో దేశ గౌరవాన్ని ఇనుమడింప చేసిన మాజీ ప్రధాని, దివంగత పీవీ నరసింహా రావుకు భారతరత్న ఇవ్వాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పీవీ 101 జయంతి సందర్భంగా నెక్లెస్ రోడ్‌లోని పీవీ ఘాట్‌లో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, మల్లారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, ప్రభుత్వ సలహాదారు రమణాచారి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన పీవీని కేంద్రం విస్మరించడం బాధాకరం అన్నారు.

కిష్ట పరిస్థితులలో ఉన్న దేశాన్ని ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి అభివృద్ధి లోకి తీసుకొచ్చిన పీవీకి భారత రత్న ఇవ్వాల్సిందేనని అన్నారు. ప్రపంచ దేశాలకు భారత దేశ ఖ్యాతిని చాటి చెప్పిన పీవీకి సరైన గౌరవం, గుర్తింపు ఇవ్వకపోవడం విచారకరం అన్నారు.

పీవీ శతజయంతి సందర్భంగా సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ఏడాది పొడవునా వేడుకలు నిర్వహిస్తుందన్నారు. అదేవిధంగా నెక్లెస్ రోడ్‌కు పీవీ మార్గ్‌గా నామకరణం చేయడంతో పాటు భారీ విగ్రహం కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. పీవీ మన మధ్య భౌతికంగా లేకపోయిన మన గుండెల్లో ఎల్లప్పుడూ చిరస్థాయిగా నిలిచే ఉంటారని మంత్రి తెలిపారు.

హైదరాబాద్ ప్రజలకు అలర్ట్.. ఎమర్జెన్సీ అయితేనే బయటికి రావాలన్న జీహెచ్ ఎంసీ

హైదరాబాద్, జూన్ 28:హైదరాబాద్ ప్రజలకు వెదర్ అలర్ట్ అందించింది బల్దియా.. అత్యవసర పరిస్థితి.. ఎమర్జెన్సీ అయితేనే ఇంట్లో నుంచి బయటికి రావాలని, లేకుంటే ఇంట్లోనే సేఫ్‌గా ఉండాలని కోరారు జీహెచ్ ఎంసీ అధికారులు. మధ్యాహ్నం నుంచి సిటీ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో లోతట్టు ఏరియాల్లో నీరు నిలిచింది. పలు చోట్ల మ్యాన్ హోల్స్ నుంచి నీరు పెద్ద ఎత్తున పొంగి పొర్లుతోంది. కొన్ని చోట్ల ఓపెన్ నాలాలు కూడా ఉన్నాయి. దీంతో రోడ్లమీద పారుతున్న వర్షపు నీటితో ఎక్కడ ఎట్లాంటి ప్రమాదం జరుగుతుందో తెలియదు కాబట్టి ప్రజలు, వాహనదారులు సేఫ్‌గా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

జూన్ 30న పదో తరగతి ఫలితాలు

హైదరాబాద్, జూన్ 28:తెలంగాణ పదో తరగతి ఫలితాలు జూన్ 30న విడుదల కానున్నాయి. ఈ మేరకు ఎస్సెస్సీ బోర్డు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం ఉదయం 11:30 గంటలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి టెన్త్ ఫలితాలను విడుదల చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు మే 23 నుంచి జూన్ 1వ తేదీ వరకు కొనసాగిన విషయం తెలిసిందే. ఇవాళ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే.

తేనేటి విందులో గవర్నర్ తమిళిసై, సీఎం కేసీఆర్

హైదరాబాద్, జూన్ 28: తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ఇవాళ రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్.. ఉజ్జల్ భూయాన్ చేత ప్రమాణం చేయించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు. ప్రమాణస్వీకారం కార్యక్రమం అనంతరం గవర్నర్ ఇచ్చిన తేనేటి విందులో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమిళిసైతో కేసీఆర్ ముచ్చటించారు. ఇక అక్కడే ఉన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కూడా కేసీఆర్ మాట్లాడారు. ఈ సమయంలో గవర్నర్, సీఎం, కేంద్ర మంత్రి మధ్య నవ్వులు విరిశాయి.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకార కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు సత్యవతి రాథోడ్, నిరంజన్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యులు సురేశ్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

టిఎస్ ఇంటర్ ఫలితాలు విడుదల.. బాలికలదే పైచేయి..

హైదరాబాద్, జూన్ 28:తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ ఫలితాలను మంత్రి విడుదల చేశారు. రాష్ట్రంలో 9లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు.

ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో 63.32 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్ లో 67.96 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫలితాల్లో బాలికలే ఎక్కువ మంది పాసయ్యారు.

ఈ ఏడాది ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌తో కలిపి మొత్తం 9,07,393 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

విద్యార్థులు ఇంటర్ రిజల్ట్స్‌ని మూడు ప్రభుత్వ వెబ్‌సైట్లలో తెలంగాణ ఇంటర్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్ tsbie.cgg.gov.in, results.cgg.gov.in, examresults.ts.nic.inతోపాటు వీటిలో ఏదైనా వెబ్‌సైట్ ఓపెన్ చేసి ఫలితాలను తెలుసుకోవచ్చు. ఆ తర్వాత ఇంటర్ ఫలితాల లింక్ పైన క్లిక్ చేసి హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేసి సెర్చ్ చేస్తే.. స్క్రీన్‌పై ఫలితాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మార్క్ షీట్‌ను ప్రింట్ కూడా తీసుకోవచ్చు.

ఆగస్టు 1 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కరోనా వల్ల గడిచిచిన రెండేళ్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. విద్యార్థులకు నష్టం జరగకుండా ఆన్‌లైన్‌లో బోధన చేశాం. గతేడాది 70 శాతం సిలబస్‌తోనే పరీక్షలు నిర్వహించామని చెప్పారు. విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు కౌన్సెలింగ్‌లు కూడా నిర్వహించామని పేర్కొన్నారు.

ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆగస్టు 1 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తాం. ఈ నెల 30 నుంచి పరీక్ష ఫీజు స్వీకరిస్తాం. రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కూడా అవకాశం కల్పించామని మంత్రి తెలిపారు. ఆగస్టు చివరి నాటికి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలను విడుదల చేస్తామని సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారు.

పల్లోంజీ మిస్త్రీ మరణం పట్ల -విచారం వ్యక్తం చేసిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, జూన్ 28:ప్రధాని నరేంద్ర మోడీ భారత వ్యాపార దిగ్గజం , షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ ఛైర్మన్ పల్లోంజీ మిస్త్రీ మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. 93 ఏళ్ల మిస్త్రీ నిన్న రాత్రి ముంబైలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్తతో భారత వాణిజ్య, పారిశ్రామిక రంగం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. పల్లోంజీ మరణం పట్ల ప్రధాని మోడీ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్తను విన్న తర్వాత ఎంతో బాధకు గురయ్యానని చెప్పారు. భారత వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు ఆయన ఎంతో చేశారని కొనియాడారు. పల్లోంజీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, అసంఖ్యాకమైన ఆయన నన్నిహితులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాని అన్నారు.

రాష్ట్రంలో రైతుబంధు సంబరం.. మంత్రి హరీశ్‌రావు ట్వీట్

హైదరాబాద్, జూన్ 28:రాష్ట్రంలో రైతుబంధు సంబురం మొదలైంది. తెలంగాణ వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రైతుబంధు నగదు జమ అవుతోంది. నగదు జమ అయిన వెంటనే రైతుల ఫోన్లకు మేసేజ్‌లు రావడంతో.. అవి మోగిపోతున్నాయి. ఆ మేసేజ్‌లను చూసి రైతులు మురిసిపోతున్నారు. ఇక ఆ నగదును డ్రా చేసుకునేందుకు బ్యాంకుల వద్దకు రైతులు వెళ్తున్నారు. అలా ప్రతి ఊరులో పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తున్నారు.. ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు రైతులు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు. రాష్ట్రంలో రైతు బంధు సంబురం మొదలైందని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. తొలి రోజున ఒక ఎకరం వరకు భూమి కలిగిన 19,98,285 మంది రైతుల ఖాతాల్లో రూ. 586.66 కోట్ల నగదు జమ చేసినట్లు తెలిపారు. ఇవి అంకెలు కావు. రైతు సంక్షేమం పట్ల కేసీఆర్ అంకితభావానికి సిసలైన ఆనవాళ్లు అని ఆయన పేర్కొన్నారు. మొత్తం 68.10 లక్షల రైతులకు రూ. 7,521 కోట్లు పెట్టుబడి సాయంగా అందించనుందని మంత్రి హరీశ్‌రావు తెలిపారు.కేంద్రం అనేక ఆర్థిక ఇబ్బందులు సృష్టిస్తున్నా అన్నదాతలకు ఏ లోటు రానివ్వద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ రైతుబంధు కింద పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ దృఢ సంకల్పానికి యావత్ రైతులోకం జేజేలు పలుకుతున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు. తొలకరి రైతుకు ప్రకృతి ఇచ్చిన వరం.. రైతుబంధు అన్నదాతకు ప్రభుత్వం అందిస్తున్న వరం..

వచ్చే నెల 3 నుంచి కల్యాణ వేంకటేశ్వరుడి సాక్షాత్కార వైభవోత్సవాలు

తిరుపతి, జూన్ 28: శ్రీనివాసమంగాపురంలో కొలువై ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి సాక్షాత్కార వైభవోత్సవాలు వచ్చే నెల 3 నుంచి జరుగనున్నాయి. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల పోస్టర్లను జేఈవో వీరబ్రహ్మం ఆవిష్కరించారు. టీటీడీ పరిపాలనా భవనంలోని జేఈఓ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా జేఈఓ మాట్లాడుతూ, జూలై 3 నుంచి 5 వరకు వైభవంగా సాక్షాత్కార వైభవోత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జూలై 3, 4, 5వ తేదీలలో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు ఊంజల్ సేవ, రాత్రి 8 నుంచి 9 గంటల వరకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనునారు. శ్రీ భూ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి జూలై 3న పెద్దశేష వాహనంపై, జూలై 4న హనుమంత వాహనంపై, జూలై 5న గరుడ వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈఓ శ్రీమతి వరలక్ష్మి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ బాలాజి రంగాచార్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చరిత్రలో నేటినిజం

తేది॥ ఆనందమే నీవాత్రుప్తియై
తనయుడుగా పుట్టి పులకించినట్లు తనుచున
జనుల మనంబున నిలచుచు
"ఘనశ్రీకరు తిరారి"యగుల భవ్యతిరు బాంధవా !!

(జూన్ 29 ఘనశ్యాతివారి పుట్టిన రోజు...)

-రాధశ్రీ
సెల్: 9494481210

ఒక ఫోటో గత ఘన చరిత్రకు సజీవసాక్షం

(29 జూన్ 'ప్రపంచ కెమెరా దినం' సందర్భంగా)

పోటీలు తీసే సాధనంగా 'కెమెరా' మనందరికీ అనాదిగా పరిచయమే. తమ తమ డ్రాయింగ్ రూముల్లో గోడలకు వేళాడే ఫోటోలు తమ గత జీవితపు ముఖ్య సన్నివేశాలు, వేడుకలను నిత్యం గుర్తు చేస్తుంటాయి. ఫోటోగ్రఫీ అనగా 'వెలుతురుతో వ్రాయడం' అని, 'కెమెరా అబ్స్కూరా' అనగా 'చీకటి గది' అని అర్థం. 2017 వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 1.2 ట్రిలియన్ డిజిటల్ ఫోటోలు అందుబాటులో ఉన్నాయని అంచనా. జీవితంలో ఓ భాగమైన కెమెరా ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏట 29 జూన్ రోజున "ప్రపంచ కెమెరా దినం" పాటించుట ఆనవాయితీగా మారింది.

కెమెరా, ఫోటోగ్రఫీ చరిత్ర:

కెమెరా, ఫోటోగ్రఫీ చరిత్ర 1825లో హెలియోగ్రాఫ్ రూపంలో 'జోసెఫ్ నైసీ' చొరవతో ప్రారంభమైంది. 1839లో 'లూయిస్ జాఖీస్ డగ్యూరె' కృషితో ప్రథమ వెలసిపోని ఫోటోను తీయడంతో వారిని 'ఫోటోగ్రఫీ పితామహుడు'గా పిలుస్తున్నారు. ఫోటోగ్రఫీ రంగంలో స్థిరమైన ఫోటోఫిలిమ్ రూపకర్తగా 'జార్జ్ ఈస్ట్‌మన్' పరిశోధనలో 1888లో తొలి 'కొడాక్' కెమెరా ఆవిర్భవించింది. 1936లో జపాన్ దేశంలో 'కానన్' కెమెరా తయారుచేయబడి అమ్మకానికి వచ్చింది. 1989లో తొలి 'డిజిటల్ కెమెరా'ను జపాన్‌లోని 'ఫ్యూజీ' కంపెనీ వాణిజ్యపరంగా విడుదల చేసింది. 2010 వరకు మార్కెట్‌లో 'డిజిటల్ వీడియో కెమెరా' అందుబాటులోకి వచ్చింది. ప్రతి ఒక్కరి జీవితంలో ఫోటోల ప్రాధాన్యతను గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏట 29 జూన్ రోజున 'ప్రపంచ కెమెరా దినం' జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. అత్యంత మేలైన డిజిటల్ కెమేరాలను నిర్మించిన కంపెనీగా 'కొడాక్'కు గుర్తింపు ఉన్నది.

జీవితంలో భాగమైన స్మార్ట్‌ఫోన్ కెమెరా:

వేడుకల్లోని సంతోష క్షణాలను బంధించడం, ప్రకృతి అందాలను బంధించడం, నేర ఘటనలకు సాక్షంగా నిలవడం, ముఖ్య సన్నివేశాలను భావితరాలకు అందించడం, సమాజహిత కార్యాలు, చారిత్రాత్మక ఘటనలు, సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులు లాంటి పలు సందర్భాలలో కెమెరాలు తీసే ఫోటోలు మనందరికీ తెలుసు. 2000 నాటికి స్మార్ట్ ఫోన్‌లో కెమెరా ఇమిడి ఉండడంతో సాంప్రదాయ కెమెరాలకు ప్రాధాన్యత తగ్గిందనే చెప్పాలి. కెమెరా లేకుండా నిన్నటి గుర్తులు సజీవంగా కనిపించవు. 'ఒక ఛాయాచిత్రం వేల మాటలకు సమాన అర్థాన్ని ఇస్తుంది' అనేది అతిశయోక్తి కాదు. గత స్మృతులకు నిలువెత్తు సాక్ష్యాలు ఛాయాచిత్రాలు. నేడు మన చేతిలో ఇమిడి ఉన్న స్మార్ట్ ఫోన్ల మాధ్యమంగా 'సెల్ఫీ ఫోటోలు' తీసుకునే ఆధునిక సాంకేతిక ఉపకరనాలు మనకు చేరువైనాయి. కెమెరాతో ఫోటోలు తీయగలగడం అనేది ఓ అద్భుత కళ. ఒక చక్కటి ఛాయాచిత్రం ఓ అద్భుత మనోఉల్లాసానికి కారణం అవుతుంది. ఓ ఫోటో వేల ఏండ్లు చరిత్రకు సాక్షిగా నిలుస్తుంది. నేటి స్మార్ట్ ఫోన్‌లో ఇమిడి ఉన్న అత్యాధునిక కెమెరాను ఉపయోగించి నిత్యం ఎన్నో అద్భుత సన్నివేశాలను బంధిస్తున్నాం. నేటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన కెమేరాతో క్షణాల్లో ఫోటో తీయడం, వేల ఫోటోలను సేవ్ చేసుకోగలగడం, ఫోటోలను తిరిగి మెరుగుపరుచు కోగలగడం లాంటి వసతులు అందుబాటులోకి వచ్చాయి.

ప్రపంచ కెమెరా దినం సందర్భంగా మన స్మార్ట్ ఫోన్‌ను ఉపయోగించి పలు సన్నివేశాలను బంధించడం, మన ఫోటోలను సామాజిక మాధ్యమాల ద్వారా బంధుమిత్రులకు పంపించడం, కెమెరా మెలుకువలు తెలుసుకోవడం, ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించడం, కెమెరా/ఫోటోగ్రఫీ కళ/నైపుణ్యం/సైన్స్/చరిత్రను తెలుసు కోవడం లాంటి కార్యక్రమాలు నిర్వహించవచ్చు. కెమెరా ప్రాధాన్యతను గుర్తించి అవసర సందర్భాలలో పలు వేడుకలు/సమావేశాలు/సభలు/సంఘటనలు/ ప్రకృతి రమణీయతలు/పండుగలు/సంస్కృతులు మొదలైన చిరస్మరణీయ సన్నివేశాలను బంధించే సదవకాశాలను అందివుచ్చుకోవడానికి మనందరం ప్రయత్నిద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

బెంగళూరులో ప్రారంభంకానున్న హెల్త్ పైలట్ ప్రాజెక్ట్

ఎఫ్ఏహెచ్‌డి మంత్రిత్వ శాఖ కర్ణాటక మరియు ఉత్తరాఖండ్‌లతో కలిసి వన్ హెల్త్ ఫ్రేమ్‌వర్క్ అండర్‌టేకింగ్ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తోంది

నాడు పోస్టు చేయడమైనది: 27 ఏజఐ 2022 11:01ంఓ ఎఎ ఖఎః ఊఎటవతీజీఎజీట

పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమశాఖ (డిఏహెచ్‌డి), ఫిషరీస్, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం జంతు, మానవ మరియు పర్యావరణ వ్యవస్థకు చెందిన వాటాదారులను ఒకే-ఆరోగ్య విధానం ద్వారా సవాళ్లను పరిష్కరించడానికి ఉమ్మడి వేదికపైకి తీసుకురావడానికి చొరవ తీసుకుంది. బిల్ ఉ మెలిండా గేట్స్ ఫౌండేషన్ (బిఎంజీఎఫ్) మరియు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) సహకారంతో డిఏహెచ్‌డి అమలు భాగస్వామిగా కర్ణాటక, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో వన్-హెల్త్ ఫ్రేమ్‌వర్క్ అండర్‌టేకింగ్ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తోంది.

పశుసంవర్ధక ఉ పాడిపరిశ్రమ శాఖ (డిఏహెచ్‌డి) కర్ణాటకలో ఓ హెల్త్ పైలట్ ప్రాజెక్ట్‌ను రేపు బెంగళూరులో ప్రారంభించనుంది. కర్ణాటకలో ఈ పైలట్ ప్రాజెక్ట్‌ను పశుసంవర్ధక ఉ పాడిపరిశ్రమ శాఖ కార్యదర్శి శ్రీ అతుల్ చతుర్వేది, పశుసంవర్ధక, పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ మంత్రిత్వ శాఖ పశుసంవర్ధక, మానవ, వన్యప్రాణులు, కేంద్ర, రాష్ట్ర స్థాయి ఇతర ముఖ్య ప్రముఖులు మరియు వాటాదారుల సమక్షంలో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

ఈ కార్యక్రమ ఫలితాల ఆధారంగా జాతీయ వన్ హెల్త్ రోడ్‌మ్యాప్‌ను డిఏహెచ్‌డి అభివృద్ధి చేస్తుంది. ఇది భవిష్యత్తులో జూనోటిక్ వ్యాధి వ్యాప్తిని నిరోధించడంలో సహాయపడుతుంది. మెరుగైన ప్రతిస్పందన యంత్రాంగం మరియు నిర్వహణను కలిగి ఉంటుంది. ఈ కార్యక్రమంలో కర్ణాటకకు సంబంధించిన సామర్థ్య నిర్మాణ ప్రణాళిక మరియు వన్ హెల్త్ బ్రోచర్ (కన్నడ)ను ఆవిష్కరించనున్నారు.

నేడు డిగ్రీ దోస్త్ నోటిఫికేషన్! కాలేజీ అడ్మిషన్లకు సన్నాహాలు

హైదరాబాద్, జూన్ 28:తెలంగాణలోని ఏడు ప్రధానమైన యూనివర్సిటీల పరిధిలోని డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు సంబంధించిన దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి రేపు విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఇంటర్ ఫలితాలు ఈరోజు (మంగళవారం) విడుదల చేసిన క్రమంలో ఒకవేళ వీలైతే ఈరోజు సాయంత్రం లేదా బుధవారం దోస్త్-2022-23 నోటిఫికేషన్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. అర్హత కలిగిన విద్యార్థులు డిగ్రీలో ప్రవేశాలు పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని దాదాపు 1046 వరకు ఉన్న డిగ్రీ కాలేజీల్లో 3 విడతల్లో డిగ్రీ అడ్మిషన్లు ఆన్‌లైన్ ద్వారా చేపట్టనున్నారు. సీట్ల కేటాయింపులు పూర్తయిన తర్వాత సెప్టెంబర్ నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. దోస్త్ ద్వారా రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, కోఠి మహిళా విశ్వవిద్యాలయాల పరిధిలోని డిగ్రీకాలేజీల్లో అడ్మిషన్లను కల్పించనున్నారు. మొత్తం కాలేజీల్లో కలిపి దాదాపు 4.12 లక్షల వరకు డిగ్రీ సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సీట్లు ఎప్పుడూ పూర్తి స్థాయిలో నిండని పరిస్థితి. సగం వరకు సీట్లు ఖాళీగానే ఉండిపోతున్నాయి. ఈక్రమంలోనే జీరో అడ్మిషన్లు, అడ్మిషన్లు అతి తక్కువగా నమోదైన కాలేజీలు ఈ విద్యా సంవత్సరం చాలా వరకు మూతపడనున్నాయి.

కోఠిలోని ఉస్మానియా మహిళా కళాశాలను తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంగా ఏర్పాటు చేస్తూ ఏప్రిల్‌లో తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈసారి మహిళా వర్సిటీలోనూ అడ్మిషన్లు చేపట్టనున్నారు. అయితే ఇంటర్ ఫలితాలను నేడు ప్రకటించిన నేపథ్యంలో ఇప్పటి వరకు నూతనంగా ఏర్పాటైన కోఠి మహిళా యూనివర్సిటీలో ఈ విద్యా సంవత్సరానికి డిగ్రీలో అడ్మిషన్లు చేపడుతున్నారా? లేదా? అనే దానిపై అధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు లేవు. దీంతో అందులో ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ముందస్తుగా ప్రకటిస్తే దోస్త్ నోటిఫికేషన్ ద్వారా విద్యార్థులు వర్సిటీని ఎంచుకునే వీలుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

2022-23 విద్యా సంవత్సరానికి దోస్త్‌లో నమోదైన దాదాపు 1,046 డిగ్రీ కాలేజీల్లో దాదాపు 4 లక్షల 12 వేలకు పైగా సీట్లు ఉన్నాయి. 2020-21 ఏడాదిలో 2లక్షల 28వేల వరకు సీట్లు భర్తీ అయితే, 2021-22లోనూ దాదాపు 50 శాతం సీట్లే భర్తీ అయ్యాయి. చాలా మంది విద్యార్థులు సాంప్రదాయ కోర్సుల్లో చేరేందుకు ముందుకు రావడంలేదు. దాంతో ప్రతి ఏడాది సీట్లు భారీగా మిగులుతున్నట్లు అధికారులు చెప్తున్నారు. నోటిఫికేషన్ వెలువడిన తర్వాత బీఏ/బీఎస్సీ/బీకామ్(వోకేషనల్)/బికామ్(ఆనర్స్)/బీఎస్‌డబ్ల్యూ/బీబీఏ/బీబీఎం/బీసీఏ కోర్సులలో అర్హులైన అభ్యర్థులు డిగ్రీ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సారి డిగ్రీలో కొన్ని కొత్త కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. కొత్త కోర్సుల మార్పిడికి ఇప్పటి వరకు దాదాపు 150 వరకు కాలేజీలు ఉన్నత విద్యామండలికి దరఖాస్తు చేసుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు, ఇతర రాష్ట్రాల/బోర్డు నుండి సమాన గుర్తింపు కలిగిన పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రతి ఏటా డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులుగా ఉంటారు.

మన్యం జిల్లాలో రోడ్డుప్రమాదం.. వ్యాన్ బోల్తా.. 40మందికి గాయాలు

అమరావతి, జూన్ 28: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పార్వతీపురం మన్యం జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. వ్యాన్ బోల్తా పడి.. 20మందికి గాయాలయ్యాయి. మన్యం జిల్లా సీతంపేట మండలంలో వజ్జాయిగూడ దగ్గర వ్యాన్ బోల్తా పడింది. ఈ ఘటనలో 40మందికి గాయాలు కాగా? ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. గాయాల పాలైన వారిని ఆస్పత్రికి తరలించారు. ఒడిశాలో శుభకార్యానికి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.

బృందావనం వద్ద కృష్ణ కుటీర్ లోని మహిళలతో సంభాషించిన భారత రాష్ట్రపతి

న్యూఢిల్లీ, జూన్ 28:భారత రాష్ట్రపతి శ్రీ రామ్ నాథ్ కోవింద్ ఈరోజు (జూన్ 27, 2022) ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌లోని కృష్ణ కుటీర్‌ను సందర్శించి మహిళలతో సంభాషించారు.

సభను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తూ మన సంస్కృతిలో మహిళలను దేవత అని పిలుస్తారని అన్నారు. ''ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో, అక్కడ దేవతలు నివసిస్తారు' అని కూడా చెప్పబడింది. కానీ చాలా కాలంగా మన సమాజంలో అనేక సామాజిక దురాచారాలు పుట్టుకొచ్చాయి. బాల్య వివాహాలు, సతి, వరకట్నం లాగానే వితంతు జీవితం కూడా సామాజిక దురాచారమే. ఈ సామాజిక దురాచారం మన దేశ సంస్కృతికి మాయని మచ్చ. ఈ కళంకాన్ని ఎంత త్వరగా తొలగిస్తే అంత మంచిది.

ఒక మహిళ భర్త మరణానంతరం ఆ మహిళ పట్ల ఆ కుటుంబంలోనే కాదు సమాజం వైఖరిలోనూ మార్పు వస్తోందని రాష్ట్రపతి అన్నారు. వితంతువులు ఎదుర్కొంటున్న నిర్లక్ష్యాన్ని అరికట్టేందుకు మనం ముందుకు వచ్చి సమాజాన్ని జాగృతం చేయాలి. అటువంటి తృణీకరించబడిన తల్లులు మరియు సోదరీమణుల కష్టతరమైన జీవితాన్ని మెరుగుపరచడానికి చాలా మంది సాధువులు మరియు సంఘ సంస్కర్తలు ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేశారు. రాజా రామ్ మోహన్ రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ మరియు స్వామి దయానంద్ సరస్వతి వారి ప్రయత్నాలలో కొంత విజయం సాధించారు, అయితే ఈ ప్రాంతంలో ఇంకా చాలా చేయాల్సి ఉంది.

'కృష్ణా కుటీర్' వంటి ఆశ్రయాల ఏర్పాటు అభినందనీయమని రాష్ట్రపతి అన్నారు. కానీ, సమాజంలో ఇలాంటి ఆశ్రయాల నిర్మాణం అవసరం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. దీనికి బదులుగా, పునర్వివాహం, ఆర్థిక స్వాతంత్ర్యం, కుటుంబ ఆస్తిలో వాటా మరియు నిరుపేద మహిళల సామాజిక మరియు నైతిక హక్కుల రక్షణ వంటి ప్రయత్నాలను ప్రోత్సహించాలి. ఈ చర్యల ద్వారా, మన తల్లులు, సోదరీమణులలో స్వావలంబనతో పాటు ఆత్మగౌరవాన్ని పెంపొందించాలి.

సమాజంలో ఇంత పెద్ద, ముఖ్యమైన వర్గాన్ని విస్మరించలేమని రాష్ట్రపతి అన్నారు. మనమందరం కలిసి ఈ తృణీకరింపబడిన మరియు నిర్లక్ష్యానికి గురైన మహిళల పట్ల సామాజిక అవగాహనను పెంపొందించుకోవాలి. సాంఘిక దురాచారాలు, మత విశ్వాసాలు మరియు వారసత్వ హక్కులకు సంబంధించిన వివక్షను తొలగించాలి. ఆస్తి పంపిణీలో వివక్షత, పిల్లలపై మహిళల హక్కుల నిరాకరణ వంటి సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుంది. అప్పుడే, ఈ మహిళలు ఆత్మగౌరవంతో, ఆత్మవిశ్వాసంతో కూడిన జీవితాన్ని గడపగలుగుతారు. ఈ మహిళలను సమాజంలోని ప్రధాన స్రవంతిలో చేర్చడానికి కృషి చేయాలని ఆయన సమాజంలోని బాధ్యతాయుతమైన పౌరులకు విజ్ఞప్తి చేశారు.

ఇస్రో మాజీ శాస్త్రవేత్త, పద్మభూషణ్ అవార్డు గ్రహీత శ్రీ నంబి నారాయణన్ జీవితం ఆధారంగా రూపొందించిన 'రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్' చిత్రం

న్యూఢిల్లీ, జూన్ 28:త్వరలో విడుదల కానున్న 'రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్' చిత్రం ప్రత్యేక ప్రదర్శనను న్యూఢిల్లీలోని సిరి ఫోర్ట్ ఆడిటోరియంలో సమాచార , ప్రసార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి చిత్ర రచయిత, నిర్మాత, దర్శకుడు శ్రీ ఆర్. మాధవన్ నేతృత్వంలోని రాకెట్రీ బృందం హాజరైంది. తొలిసారిగా దర్శకత్వ భాధ్యతలు వహించిన శ్రీ ఆర్. మాధవన్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించారు. సీబీఐ మాజీ డైరెక్టర్ శ్రీ డీఆర్ కార్తికేయన్, సీబీఐ మాజీ ఐజీ శ్రీ పీఎం నాయర్, భారత ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు, సినీ పరిశ్రమకు చెందిన ప్రతినిధులు ప్రత్యేక ప్రదర్శనలో చిత్రాన్ని చూసారు. శ్రీ నంబి నారాయణన్ జీవితాన్ని ఆధారంగా రూపొందిన చిత్రం కథ , ఎడిటింగ్, నటన రంగాలలో ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంది.

ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ ఆర్.మాధవన్ అంతరిక్షం, ఐటీ రంగాల్లో భారతదేశం సాధించిన సాంకేతిక పరిజ్ఞాన పురోగతిని చిత్రం అద్దం పట్టిందని అన్నారు. శ్రీ నంబి నారాయణన్ అభివృద్ధి చేసిన 'వికాస్' ఇంజన్ ఒక్కసారి కూడా విఫలం కాలేదు. ఈ చిత్రం శ్రీ నంబి నారాయణన్‌కి ఘనమైన నివాళిగా రూపొందింది. మానవ వనరుల నైపుణ్యం మరియు శాస్త్రీయ నైపుణ్యానికి సంబంధించి భారతదేశం సాధించిన ప్రగతి సందేశాన్ని చిత్రం ప్రపంచానికి అందిస్తుంది.

1994లో గూఢచర్యం ఆరోపణలు ఎదుర్కొన్న భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థకు చెందిన మాజీ శాస్త్రవేత్త మరియు ఏరోస్పేస్ ఇంజనీర్ అయిన నంబి నారాయణన్ జీవితం ఆధారంగా రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్ తెరకెక్కింది. జీవితకథ ఆధారిత డ్రామా చిత్రంగా దీనిని నిర్మించారు. 75 వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ సందర్భంగా రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్ ' రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్' వరల్డ్ ప్రీమియర్ షో జరిగింది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రానికి అన్ని వర్గాల నుంచి ప్రశంసలు అందాయి. ఈ సందర్భంగా మాట్లాడిన సమాచార, ప్రసార శాఖ శ్రీ అపూర్వ చంద్ర సినిమా అందరినీ అలరించి ప్రేక్షకుల హృదయాలను హత్తుకునే విధంగా ఉందన్నారు. భారతదేశ అంతరిక్ష కార్యక్రమ విజయం కోసం తమ జీవితాంతం అంకితం చేసిన శ్రీ నంబి నారాయణన్‌తో సహా వేలాది మంది శాస్త్రవేత్తలకు ఈ చిత్రం నివాళులు అర్పిస్తుందని ఆయన తెలిపారు.సీబీఐ మాజీ ఐజీ శ్రీ పిఎం నాయర్ మాట్లాడుతూ సినిమా వినోదాత్మకంగా, ఆకర్షణీయంగా, అర్థవంతంగా ఉందన్నారు. ఇది సైన్స్, టెక్నాలజీ మరియు భావోద్వేగాల సంపూర్ణ కలయిక అని ఆయన అన్నారు. ఈ చిత్రానికి భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తుందన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు.

చిత్రం నిర్మాణం భారతదేశం, జార్జియా, రష్యా, సెర్బియా మరియు ఫ్రాన్స్‌తో సహా అనేక దేశాలలో జరిగింది. ఈ చిత్రం తమిళం, హిందీ మరియు ఆంగ్లంలో ఏకకాలంలో విడుదల అవుతుంది. తెలుగు, మలయాళం మరియు కన్నడ భాషల డబ్బింగ్ వెర్షన్‌లలో కూడా విడుదల అవుతుంది. ఈ చిత్రాన్ని 1 జూలై 2022 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

'ఇండియాస్ బూమింగ్ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం ఎకానమీ'పై నివేదిక విడుదల చేసిన నీతి ఆయోగ్

న్యూఢిల్లీ, జూన్ 28:నీతి ఆయోగ్ సంస్థ ఈరోజు 'ఇండియాస్ బూమింగ్ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం ఎకానమీ' పేరుతో ఒక నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికను నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీ, సీఈఓ అమితాబ్ కాంత్, ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ కె రాజేశ్వరరావులు విడుదల చేశారు. భారతదేశంలోని గిగ్-ప్లాట్‌ఫారమ్‌తో (పాక్షిక ఉద్యోగిత వేదిక) ఆర్థిక వ్యవస్థపై సమగ్ర దృక్కోణాలు మరియు సిఫార్సులను క్రోఢీకరిస్తూ ఈ తరహాలో ఒక నివేదికను రూపొందించడం ఇదే తొలిసారి. ఈ నివేదిక రంగం యొక్క ప్రస్తుత పరిమాణం మరియు ఉద్యోగ-ఉత్పత్తి సామర్థ్యాన్ని అంచనా వేయడానికి శాస్త్రీయ పద్ధతితో కూడిన విధానాన్ని అందిస్తుంది. ఈ నివేదిక అభివృద్ధి చెందుతున్న రంగం యొక్క అవకాశాలను, సవాళ్లను హైలైట్ చేసింది. సామాజిక భద్రత కోసం కార్యక్రమాలపై ప్రపంచ ఉత్తమ అభ్యాసాలను అందిస్తుంది. రంగంలోని వివిధ వర్గాల కార్మికులకు నైపుణ్యాభివృద్ధి మరియు ఉద్యోగ కల్పన కోసం వ్యూహాల్ని వివరించింది. ఈ సందర్భంగా నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బెరీ మాట్లాడుతూ "ఈ నివేదిక ఈ రంగం యొక్క సామర్థ్యాన్ని అర్థం చేసుకోవడంలో మరియు గిగ్ మరియు ప్లాట్‌ఫారమ్ వర్క్‌పై మరింత పరిశోధన మరియు విశ్లేషణలను నిర్వహించడంలో విలువైన జ్ఞాన వనరుగా మారుతుందని" అన్నారు. ఈ సందర్భంగా సీఈఓ అమితాబ్ కాంత్ మాట్లాడుతూ భారతదేశంలో పెరుగుతున్న పట్టణీకరణ, ఇంటర్నెట్, డిజిటల్ టెక్నాలజీలు, స్మార్ట్‌ఫోన్‌కు విస్తృతమైన ప్రాప్యత కారణంగా ఈ రంగం యొక్క ఉద్యోగ కల్పన సామర్థ్యాన్నిగురించి ప్రధానంగా ప్రస్తావించారు. మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, శిక్షణ అందించేవారు, ప్లాట్‌ఫారమ్ కంపెనీలు, ఇతర వాటాదారులకు ఈ రంగంలో వృద్ధి మరియు ఉపాధి అవకాశాలను ప్రోత్సహించడానికి, సహకారంతో పని చేయడానికి ఈ నివేదికలోని సిఫార్సులు కీలకమైన వనరుగా పనిచేస్తాయని ఆయన అన్నారు.

భారతదేశంలోని మొత్తం శ్రామికశక్తిలో 1.5 శాతంగా..

ప్రత్యేక కార్యదర్శి డా.కె.రాజేశ్వరరావు నివేదికలోని కీలక ఫలితాలు, సిఫార్సులను వివరించారు. 2020?21లో 77 లక్షల (7.7 మిలియన్లు) కార్మికులు గిగ్ ఎకానమీలో నిమగ్నమై ఉన్నారని నివేదిక అంచనా వేసింది. వీరు వ్యవసాయేతర శ్రామికశక్తిలో 2.6% లేదా భారతదేశంలోని మొత్తం శ్రామికశక్తిలో 1.5 శాతంగా ఉన్నారు. 2029?30 నాటికి గిగ్ వర్క్‌ఫోర్స్ 2.35 కోట్ల (23.5 మిలియన్లు) కార్మికులకు విస్తరిస్తుందని భావిస్తున్నారు. గిగ్ కార్మికులు 2029-30 నాటికి భారతదేశంలో వ్యవసాయేతర శ్రామికశక్తిలో 6.7% లేదా మొత్తం దేశ జీవనోపాధిలో 4.1%గా ఉంటారని అంచనా. ప్రస్తుతం, గిగ్ వర్క్‌లో దాదాపు 47 శాతం మధ్యస్థ నైపుణ్యాల ఉద్యోగాల్లో, దాదాపు 22% హై స్కిల్డ్‌లో మరియు 31% తక్కువ నైపుణ్యం కలిగిన ఉద్యోగాల్లో ఉన్నారు. మధ్యస్థ నైపుణ్యాలలో కార్మికుల ఏకాగ్రత క్రమంగా క్షీణిస్తున్నట్లు మరియు తక్కువ నైపుణ్యం మరియు అధిక నైపుణ్యం ఉన్నవారి సంఖ్య పెరుగుతున్నట్టుగా ట్రెండ్ చూపిస్తుంది.

ప్రధాన స్రవంతితో అనుసంధానించాలి..

గిగ్-ప్లాట్‌ఫారమ్ రంగం యొక్క సామర్థ్యాన్ని తగు విధంగా ఉపయోగించుకోవడానికి, ప్లాట్ఫారమ్ కార్మికుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉత్పత్తుల ద్వారా ఫైనాన్స్ యాక్సెస్‌ను వేగవంతం చేయాలని, ప్రాంతీయ మరియు గ్రామీణ వంటకాలు, వీధి ఆహారం విక్రేయం మొదలైన వ్యాపారాలలో నిమగ్నమై ఉన్న స్వయం ఉపాధి వ్యక్తులను ప్లాట్‌ఫారమ్‌లతో అనుసంధానించాలని కూడా నివేదిక సిఫార్సు చేసింది. పట్టణాలు మరియు నగరాల్లోని విస్తృత మార్కెట్‌లలో వారు తమ ఉత్పత్తులను విక్రయించేలా వీలు కల్పించాలని ఈ నివేదికలో సూచించింది. ఈ ప్లాట్‌ఫారమ్ నేతృత్వంలోని పరివర్తన మరియు ఫలితాల ఆధారిత నైపుణ్యం, కార్మికులు మరియు వారి కుటుంబాలకు జెండర్ సెన్సిటైజేన్ మరియు యాక్సెసిబిలిటీ అవగాహన కార్యక్రమాల ద్వారా సామాజిక చేరికలను మరింతగా మెరుగుపరచడం మరియు సామాజిక భద్రత 2020 కోడ్‌లో ఊహించిన విధంగా భాగస్వామ్య మోడ్‌లో తగిని సామాజిక భద్రతా చర్యలను విస్తరించడం వంటివి చేపట్టాలని నివేదిక సూచించింది. నివేదిక చేసిన ఇతర సిఫార్సులలో గిగ్ మరియు ప్లాట్‌ఫారమ్ వర్క్‌ఫోర్స్ పరిమాణాన్ని అంచనా వేయడానికి ప్రత్యేక గణన కసరత్తు చేపట్టాలని పేర్కొంది. గిగ్ వర్కర్లను గుర్తించడానికి అధికారిక గణనల సమయంలో (పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే) సమాచారాన్ని సేకరించడం వంటివి చేపట్టాలని సూచించింది.

తెలంగాణలో వ్యవసాయానికి పెద్దపీట : ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

ఖమ్మం, జూన్ 28 (నేటినిజం ప్రతినిధి): 9వ విడత రైతుబంధు అందిస్తున్న సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని పెనుబల్లి మండల కేంద్రంలో రైతుబంధు పై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ కృతజ్ఞతలు తెలుపుతూ రైతుల సమక్షంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పూలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా పంట పెట్టుబడి సాయంగా రైతుబంధు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 58 వేల కోట్ల రూపాయలు రైతులకు పెట్టుబడి సాయంగా అందించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేసి రైతన్నల కోసం రైతుబంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటల కరెంటు, సాగునీటి ప్రాజెక్టులు ద్వార సాగు నీరు అందించి రైతన్నకు వెన్నుదన్నుగా ఉందన్నారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎటువంటి సహకారం అందించకపోయిన, విభజన హామీలను కేంద్రం గాలికి వదిలేసినా, సాగునీటి ప్రాజెక్టులకు ప్రత్యేక హోదా కల్పించక పోయినా, ఆత్మ గౌరవంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో వ్యవసాయం పండగ అయిందని అన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని పీవీ జయంతి

కరీంనగర్ , జూన్ 28(నేటినిజం ప్రతినిధి): భారత మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఉజ్వల పార్కులోని ఆయన విగ్

జనగామ ఎమ్మెల్యే టికెట్ రేసులో నేను లేను : ఎమ్మెల్సీ పోచంపల్లి

జనగామ, జూన్ 28: జనగామ ఎమ్మెల్యే టికెట్ రేసులో తాను ఉన్నట్లు వస్తున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ పోచంపల్లి మీడియా సమావేశంలో మాట్లాడారు. జనగామలో తాను పోటీ చేస్తానన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు.

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి జనగామను చాలా వేగంగా అభివృద్ధి చేస్తున్నాడు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పన్నెండు నియోజకవర్గాల అభ్యర్థుల గెలుపుకోసం పాటుపడుతానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాల మేరకు జనగామలో ఇన్‌చార్జిగా పనిచేశా. అంతేతప్పా ఎన్నికల్లో పోటీ చేయడం లేదన్నారు.

రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కి తన సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి.. జాతీయ రాజకీయాల్లో ముఖ్య భూమిక పోషిస్తున్నారని బీజేపీ ఆందోళన చెందుతున్నది.

అందుకే హైదరాబాద్ వేదికగా కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఎద్దేవా చేశారు. అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను చూసి బీజేపీ బుద్ధి తెచ్చుకోవాలని ఆయన హితవు పలికారు.

అమిత్ షాతో భేటీకి ఢిల్లీకి తరలిన బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్

ముంబై, జూన్ 28: మహారాష్ట్ర సంక్షోభం నేపథ్యంలో శివసేన రెబెల్ గ్రూప్ మద్దతుతో ప్రభుత్వ ఏర్పాటుకు కాషాయ పార్టీ పావులు కదుపుతోంది. మహారాష్ట్రలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న క్రమంలో మాజీ సీఎం, బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ఢిల్లీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యేందుకు ఫడ్నవీస్ హస్తిన బాటపట్టారు. మహారాష్ట్రలో ప్రస్తుత పరిస్థితిపై చర్చించేందుకు ఫడ్నవీస్ నివాసంలో రాష్ట్ర బీజేపీ కోర్ కమిటీ భేటీ అనంతరం ఆయన బీజేపీ అగ్రనాయకత్వాన్ని కలిసేందుకు ఢిల్లీ వెళ్లడంతో రాజకీయ పరిణామాలు ఎలాంటి మలుపు తిరుగుతాయనే ఉత్కంఠ నెలకొంది.

ఫడ్నవీస్ సీఎంగా ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని రెబెల్ ఎమ్మెల్యేలకు కీలక మంత్రి పదవులు కట్టబెట్టేలా ప్రభుత్వ ఏర్పాటు దిశగా కసరత్తు సాగుతోందని ప్రచారం సాగుతోంది. రెబెల్ నేత ఏక్‌నాథ్ షిండే సైతం ఢిల్లీ వెళ్లనున్నారనే వార్తలతో మహారాష్ట్ర రాజకీయాలు ఢిల్లీ వేదికగా సాగనున్నాయి.

లబ్ధిదారుల మదిలో ఏముంటుంది.. పుస్తకావిష్కరణ చేసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, జూన్ 28 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ఆవిర్భావం అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక పథకాలు, వాటి అమలు తీరు తెన్నులపై తెలంగాణ అభిమాని, రచయిత ఇందూరు కృష్ణమా చారి రచించిన టీఆర్ఎస్ పాలిత తెలంగాణ లబ్ధిదారుల మదిలో ఏముంటుంది అనే పుస్తకాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం ఎఆ'బ కాలనీ లోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. స్వాతంత్ర్యానికి పూర్వం తెలంగాణ ప్రాంతం నైజాం నవాబు పాలనలో ఉన్న అంశాలను నాటి నుండి క్షుణ్ణంగా వివరించడం జరిగిందని రచయిత కృష్ణమా చారి వివరించారు. కోటి హృదయాల్లో ఉద్యమ జ్వాలను రగిల్చి స్వరాష్ట్రం ప్రాముఖ్యతను ప్రతి పౌరుడు ఆలోచించుకునే విధంగా ప్రతి ఒక్కరిని చైతన్యపరిచి రాష్ట్రాన్ని సాధించుకోవడం ఎవరికైనా సాధ్యమా అని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం పాలన క్రమంలో ఎన్నో పథకాల ద్వారా లబ్ధిదారుల మదిలో టీఆర్ఎస్ పాలన పట్ల ఎలాంటి అభిప్రాయం కృతజ్ఞతా భావంతో ఉన్నారో అంచనావేసి వివరణాత్మంగా ఈ పుస్తకంలో ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి పేదల సంక్షేమమే తన బాధ్యతగా తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, నాటి ఉద్యమ సారథి నేతృత్వంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్ కమర్తపు మురళి, నాయకులు ఖీఏఅ కృష్ణ ఉన్నారు.



మున్సిపాలిటీలలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి... !

-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, జూన్ 27 (నేటి నిజం ప్రతినిధి) జిల్లాలోని మున్సిపాలిటీలలో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్, మెప్మా అధికారులతో మున్సిపల్ డెవలప్మెంట్ వర్క్స్, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పిఎం స్వ నిధి, ఎస్ హెచ్ జి బ్యాంక్ లింకేజీ, సమీకృత వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ల పురోగతి, మహాప్రస్థానం తదితర అంశాలపై మున్సిపాలిటీ వారిగా సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చార్టెడ్ ఎక్స్పెండిచర్ ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వార్డు వారిగా పారిశుద్ధ్య కార్మికులను, వాహనాన్ని అలాట్ చేసి తడి పొడి చెత్త రెగ్యులర్గా సేకరించేలా తగిన ప్రణాళిక చేయాలన్నారు. ఆడియో వినిపించడంతో పాటు రిజిస్టర్ పెట్టాలని ఫిర్యాదు చేయడానికి ఫోన్ నెంబర్ను డిస్ప్లే చేయాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. చెత్త నిర్వహణపై ప్రత్యేకించి స్వయం సహాయక సంఘాలతో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి వారం ప్రజల భాగస్వామ్యంతో శ్రమదానం చేపట్టాలన్నారు.

నెలరోజుల్లోగా వంద శాతం సెగ్రిగేషన్ జరగాలని స్పష్టం చేశారు. పొడి చెత్తను స్క్రాపర్స్ తో టై అప్ చేసుకుని అమ్మాలని, తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారీ కావాలని తెలిపారు. సాలిడ్, లిక్విడ్ వేనేజ్మెంట్ ప్రాపర్ గా జరగాలన్నారు. అన్ని డంప్ యార్డులు వినియోగం లోకి తీసుకు రావాలని స్పష్టం చేశారు. అన్ని మున్సిపాలిటీలలో పబ్లిక్ టాయిలెట్స్ అన్ని వినియోగంలో ఉండాలన్నారు.

హరితహారంలో నాటడానికి నర్సరీల్లో సరిపడు మొక్కలు పెంచాలన్నారు. రోడ్డుకు ఇరువైపుల ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలని తెలిపారు. ప్రతి షాపు ముందు ఒక మొక్క ఉండాలన్నారు.

హరిత హారాన్ని విజయవంతం చేయాలి. తెలంగాణ క్రీడా ప్రాంగణాల పై దృష్టి సారించాలన్నారు. జూలై 15లోగా వార్డు వారిగా క్రీడా ప్రాంగణాలు పూర్తి కావాలన్నారు.

సమీకృత వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణాలు నిర్ణీత గడువులోగా పూర్తి కావాలన్నారు. అగ్రిమెంట్ తేదీ మేరకు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు.

ఆయా అభివృద్ధి పనులు అన్నింటిని వేగవంతంగా నాణ్యతతో పూర్తయ్యేలా సంబంధిత మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, మున్సిపల్ కమిషనర్లు, మెప్మా పి డి, పబ్లిక్ హెల్త్ ఈఈ, డిఈ ఈ లు, ఏ ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లాలో పనిచేసిన కాలం నాకు సంతృప్తినిచ్చింది ..!

-ఆత్మీయ అభినందన సభలో తన అనుభవాన్ని పంచుకున్న కలెక్టర్ హనుమంతరావు.

సంగారెడ్డి, జూన్ 28 (నేటి నిజం ప్రతినిధి)సౌమ్యుడు, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లాను అగ్రగామిలో నిలిపి,జిల్లాలో తనదైన ప్రత్యేక ముద్రను వేసిన కలెక్టర్ హనుమంతరావు అని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు.

గత మూడు సంవత్సరాల 10 నెలలపాటు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా సేవలందించి బదిలీపై వెళ్తున్న హనుమంతరావుకు, నూతనంగా వచ్చిన కలెక్టర్ శరత్ కు జిల్లా అధికారుల సంఘం సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆత్మీయ అభినందన సభను, ఏర్పాటు చేశారు.

కలెక్టరేట్ ఆడిటోరియంలో రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన సభను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు అందించిన స్ఫూర్తి ,సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ జిల్లాలో అంకితభావంతో పని చేసే అధికారులు ఉన్నారని, పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, రెవిన్యూ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించి పని చేశారని, అందరి సహకారంతోనే ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో పలు అంశాలలో జిల్లా రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచిందని గుర్తు చేశారు. ఇక్కడ పనిచేసిన కాలం సంతృప్తినిచ్చిందన్నారు. బదిలీపై వచ్చిన జిల్లా కలెక్టర్ శరత్ అన్ని విషయాలలో మంచి ప్లానర్ అని, ఏ కార్యక్రమాన్ని అయినా దిగ్విజయంగా పూర్తి చేస్తారని, అభివృద్ధిలో జిల్లాను పరుగులెత్తి స్తారని, వారి దిశానిర్దేశం లో జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

అన్ని విధాల సహకరించిన ఉన్నతాధికారులు, అధికారులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరికీ పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ, జిల్లా అధికారుల సంఘం, రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రమణకుమార్, అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, డి ఆర్ వో రాధిక రమణి, జిల్లా అధికారులు, తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాములు, సెక్రెటరీ మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

"జాతీయ రహదారుల ప్రతిభా సత్కారాలు"- 2021

న్యూఢిల్లీ, జూన్ 28:దేశంలో రహదారి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి మరియు నిర్మించేందుకు, రహదారుల నిర్మాణం, నిర్వహణ ప్రక్రియలో వాటాదారులను ప్రోత్సహించడానికి మరియు వారిలో ఆరోగ్యకరమైన పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించడానికి రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ (ఓనీఖీఊ) 2018లో "నేషనల్ హైవేస్ ఎక్సలెన్స్ అవార్డ్స్" (ఔఊఇం) ప్రారంభించింది.

దేశవ్యాప్తంగా అత్యుత్తమ పనితీరు కనబరిచిన రహదారి ఆస్తులు, టోల్ ప్లాజాలు నిర్వహించే సంస్థలను గుర్తించి, అవార్డులను అందించాలనే ఆలోచన ఉంది. నిర్మాణం, కార్యకలాపాలు డ నిర్వహణ, ఆవిష్కరణలు, పచ్చదనం, హైవే అభివృద్ధిలో టోలింగ్ దశలు అలాగే రహదారి భద్రత రంగంలో అనూహ్యంగా పనితీరు కనబరుస్తూ, అత్యుత్తమ నాణ్యమైన సేవలను అందిస్తున్న సంస్థలను ఇందులో భాగంగా గుర్తిస్తారు. పర్యావరణ సుస్థిరత, పరిశుభ్రత కారకాలపై బలమైన దృష్టితో పాటు కొత్త, వినూత్న నిర్మాణ ప్రక్రియల ద్వారా ప్రతిరోజూ ప్రపంచ స్థాయి రహదారి మౌలిక సదుపాయాలు, హైవేలు, టోల్ ప్లాజాలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, వంతెనలు, సొరంగాలను సృష్టించడం ఈ అవార్డు లక్ష్యం.

ఈ అవార్డులు అనేక విభాగాలలో ఇవ్వనున్నారు. నిర్మాణ, కార్యాచరణ మార్గదర్శకాలకు కట్టుబడి, అధిక నాణ్యత మరియు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, సుస్థిరమైన పనులు చేస్తున్న సంస్థలను అధికారులు గుర్తిస్తారు. ఈ ప్రయోజనం కోసం వివరణాత్మక, వర్గ-నిర్దిష్ట మూల్యాంకన ఫ్రేమ్‌వర్క్‌లు అభివృద్ధి చేయబడ్డాయి. అవార్డు వర్గానికి సంబంధించిన ప్రాజెక్ట్ సమాచారం మరియు పత్రాలను అప్‌లోడ్ చేయడం ద్వారా సంస్థలు ఆన్‌లైన్ పోర్టల్ ష్టబిబిజూబ://ఎష్ట్రనీనీఎతితీజీబష్ట్రతి.తిని/జీలిజీతీటబ లో నామినేట్ చేసుకుంటారు. మొదటి రౌండ్ డెస్క్‌టాప్ అసెస్‌మెంట్ (ఆం), ఇందులో సమర్పించబడిన డేటా యొక్క చెల్లుబాటు మరియు యాజమాన్యం శిక్షణ పొందిన అధికారులచే 4-సబ్ రౌండ్‌ల నాణ్యత తనిఖీ ద్వారా ధృవీకరించి మూల్యాంకనం చేయబడతాయి. దీని తర్వాత రెండవ రౌండ్ అసెస్‌మెంట్ ఉంటుంది - ఆం సమయంలో చేసిన క్లెయిమ్‌లను ధృవీకరించడం కోసం షార్ట్‌లిస్ట్ చేయబడిన ప్రాజెక్ట్‌ల ఫీల్డ్ అసెస్‌మెంట్. మూడవ రౌండ్‌లో, నిపుణులైన జ్యూరీ ప్యానెల్ షార్ట్‌లిస్ట్ చేయబడిన ప్రాజెక్ట్‌లను సమీక్షిస్తుంది మరియు వివరణాత్మక చర్చల తర్వాత విజేతలను గుర్తిస్తుంది.

2018లో ఇచ్చిన మొదటి అవార్డుల్లో, 5 కేటగిరీల్లో (ఉత్తమ నిర్మాణ నిర్వహణ, ఆపరేషన్ మరియు ఉత్తమ నిర్వహణ, ఉత్తమ హైవే భద్రత, టోల్ ప్లాజా నిర్వహణ మరియు ఉత్తమ ఆవిష్కరణ) మొత్తం 107 నామినేషన్లు అందాయి. చివరి 11 మంది విజేతలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ 8 జనవరి 2019న అవార్డులు ప్రదానం చేశారు.

2019 అవార్డు కార్యక్రమాల్లో, రెండు కొత్త కేటగిరీలు ప్రవేశపెట్టారు. అవి గ్రీన్ హైవేలు, అత్యుత్తమ ఛాలెంజింగ్ కండిషన్స్. 7 కేటగిరీల్లో 104 నామినేషన్లు అందాయి. చివరి 12 మంది విజేతలకు కేంద్రమంత్రి 14 జనవరి 2020న అవార్డులు ప్రధానం చేశారు.

2020లో అన్ని విభాగాల్లో మొత్తం 157 నామినేషన్లు అందాయి. 2019 నుండి బ్రిడ్జ్ డ టన్నెల్ అనే ఒక ప్రత్యేక అవార్డు కేటగిరీకి అదనంగా చేర్చారు. కేంద్ర మంత్రులు శ్రీ రాజ్‌నాథ్ సింగ్ మరియు శ్రీ నితిన్ గడ్కరీ తుది విజేతలను అవార్డులో సత్కరించారు. 18 జనవరి 2021న విజ్ఞాన్ భవన్‌లో ఈ వేడుక జరిగింది. ఈ ఏడాది, రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, జూన్ 28న అవార్డు వేడుకను నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా ఉత్తమ పనితీరు కనబరుస్తున్న రోడ్ అసెట్స్ డ టోల్ ప్లాజాల కోసం సంస్థలు/స్టేక్‌హోల్డర్లను సత్కరించేందుకు కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ సమక్షంలో అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ నాలుగో విడుత అవార్డుల్లో, వంతెన నిర్మాణం, టన్నెల్ నిర్మాణం అనే రెండు కొత్త విభాగాలు ప్రవేశపెట్టబడ్డాయి. 2021 అవార్డుల విభాగం కోసం, కేటగిరీలు క్రింది విధంగా ఉన్నాయి:

-అత్యున్నత ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్: ప్రాజెక్ట్- ఈపీసీ డ పీపీపీ అమలు విధానం ఆధారంగా రెండు ఉపవర్గాలతో సకాలంలో సాధించిన, సమతుల్య బడ్జెట్, నాణ్యతా ప్రమాణాలలో ఎటువంటి రాజీ లేకుండా అన్ని-ప్రాజెక్ట్ మైలురాళ్లను సమర్థవంతంగా అమలు చేసిన వాటికి ఈ అవార్డు ఇస్తారు.

-అత్యున్నత హైవే సేఫ్టీ: రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి తీసుకున్న ప్రయత్నాలపై దృష్టి సారిస్తుంది. ప్రాజెక్ట్ అమలు విధానం ఆధారంగా రెండు ఉపవర్గాలతో(కొండ ప్రాంతాలు, బల్లపరుపు ప్రాంతాలు) నివారణ చర్యలు మరియు అత్యవసర ప్రతిస్పందన సేవలను ఏర్పాటు చేస్తుంది.

-అత్యుత్తమ ఆపరేషన్, నిర్వహణ: మరమ్మత్తు పనులు, కాలానుగుణ తనిఖీలు, ప్రత్యేక నిర్మాణాల నిర్వహణ, స్పారీ అనుభవంలో అసమానమైన నాణ్యత మరియు పేవ్‌మెంట్‌ల పరిపూర్ణ సున్నితత్వంతో కూడిన ప్రాజెక్ట్‌లను వేగంగా మరియు సజావుగా అమలు చేయడం వంటి అంశాలలో ఉత్తమైనవాటిని ఎంపిక చేస్తారు. పేవ్‌మెంట్ రకం ఆధారంగా, దృఢమైన మరియు సౌకర్యవంతమైన పేవ్‌మెంట్ అని రెండు వర్గాలు ఉన్నాయి.

-అత్యుత్తమ టోల్ నిర్వహణ: టోల్ వద్ద ట్రాఫిక్ మరియు సేవల సమర్థవంతమైన నిర్వహణపై దృష్టి సారిస్తుంది.

-ఇన్నోవేషన్: కొత్త నిర్మాణ సాంకేతికత లేదా నిర్మాణ మరియు రేఖాగణిత రూపకల్పనను రూపొందించడంలో లేదా స్వీకరించడంలో గణనీయమైన సాధనపై దృష్టి సారిస్తుంది.

-గ్రీన్ హైవే: సహజ పర్యావరణాన్ని రక్షించడానికి లేదా మెరుగుపరచడానికి మరియు/లేదా ప్రాజెక్ట్ అభివృద్ధి ప్రభావాన్ని తగ్గించడానికి అనుసరించిన వినూత్న పద్ధతుల కోసం ఆదర్శప్రాయమైన ప్రయత్నాలపై దృష్టి సారిస్తుంది.

-సవాలుగా ఉన్న స్థితిలో అత్యుత్తమ పని: సవాలుతో కూడిన వాతావరణంలో పనిచేసిన రాయితీదారు/కాంట్రాక్టర్ యొక్క ప్రయత్నాలను గుర్తిస్తుంది.

-వంతెన నిర్మాణం: నాణ్యత మరియు భద్రత పెంపుదల, సమయపాలన మరియు వ్యయ-సమర్థత గురించి మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఏదైనా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లయితే గుర్తిస్తుంది.

-టన్నెల్ నిర్మాణం: ప్రాజెక్ట్ యొక్క నాణ్యత, సమయపాలన, ఖర్చు-ప్రభావం, భద్రత మరియు/లేదా సామర్థ్యాన్ని పెంచే ప్రత్యేకమైన సాంకేతికత లేదా డిజైన్‌ను రూపొందించిన లేదా స్వీకరించిన ప్రాజెక్ట్‌లపై దృష్టి సారిస్తుంది.

టీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు..ఆహ్వానించిన ఎమ్మెల్యే కిశోర్ కుమార్

సూర్యపేట, జూన్ 24(నేటినిజం కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల ప్రతినిధి): రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నుంచి టీఆర్ఎస్‌లో చేరుతున్నారని చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం పార్టీలకు చెందిన సుమారు 200 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్ కుమార్ మాట్లాడుతూ.. గతంలో తుంగతుర్తి నియోజకవర్గనీ అంటే కక్షలు, హత్యలు, రక్తపాతాలకు నిలయం ఉండేది. కాగా, తాను ఎమ్మెల్యే అయినప్పటి నుంచి సీఎం కేసీఆర్, జిల్లా మంత్రి జగదీష్ రెడ్డిల సహకారంతో నియోజకవర్గ రూపురేఖలు మార్చేశానని చెప్పారు.

నాడు ఇక్కడి ప్రజలకు పని దొరక్క వలసలు వెళ్లగా.. నేడు గోదావరి జలాలు రావడంతో చేతినిండా పని దొరకడమే కాక.. ఇతర రాష్ట్రాల కూలీలు ఇక్కడ ఉపాధి పొందుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలు డిపాజిట్లు దక్కించుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నాయన్నాయని ఎద్దేవా చేశారు.

సత్యసాయి జిల్లాలో అల్లూరికి ఘన నివాళి

అమరావతి, జూన్ 28: స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 125 వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటం వద్ద అధికారులు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బసంత్ కుమార్ తొలుత అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి సాయుధ విప్లవాన్ని ఉధృతం చేసిన గొప్ప దేశభక్తుడు అల్లూరి సీతారామరాజు అని అభివర్ణించారు. బ్రిటిష్ పాలకులను, సైన్యాన్ని తన కార్యకలాపాలతో భయభ్రాంతులకు గురిచేసిన తీరు బ్రిటిష్ ప్రభుత్వంలో భయాందోళనకు గురి చేసిందని చెప్పారు.

బ్రిటిష్ సైన్యానికి ముందస్తు సమాచారం అందించిన అతడి స్ట్రైకింగ్ ఆపరేషన్లు అతడ్ని బ్రిటిష్ పాలనలోనే హీరోగా నిలబెట్టాయని బసంత్ కుమార్ అన్నారు. అతడి దేశభక్తి స్ఫూర్తి భారతీయ జాతీయవాదం జ్వాలలను రేకెత్తించిందని, దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేపట్టేందుకు అనేకమందిని ప్రేరేపించిందని గుర్తుచేశారు. భారతీయుల గుండెల్లో ఇప్పటికీ మరువలేని వీరుడుగా నిలిచిపోయారని అనంతపురం జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ శ్లాఘించారు.

అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వారిలో డీటీడబ్ల్యూవో అన్నాదొరై, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ విశ్వమోహన్ రెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, హార్టికల్చర్ డీడీ పద్మలత, సెరీకల్చర్ డీడీ శాంతి, మైనార్టీల సంక్షేమ శాఖ డీడీ మహమ్మద్ రఫీ, వికలాంగుల శాఖ డీడీ మహ్మద్ రఫీ, టూరిజం అధికారి దీపక్ తదితరులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల 27 నుంచి వచ్చే నెల 4 వరకు అల్లూరి జయంతి వారోత్సవాలను నిర్వహిస్తున్నది.

ఉపాధి హామీ పథకంలో వంద శాతం లక్ష్యాన్ని సాధించాలి...!

-తెలంగాణ క్రీడా ప్రాంగణాలు వచ్చే నెల 20 లోగా పూర్తి కావాలి ఆగస్ట్ మాసంతానికి ప్లాంటేషన్ పూర్తి కావాలి.
జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, జూన్ 28 (నేటి నిజం ప్రతినిధి) ఉపాధి హామీ పథకంలో వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఎం పీ ఓ లు, ఏ పి ఓ లతో కలెక్టర్ తెలంగాణ క్రీడా ప్రాంగణాలు,పల్లె ప్రకృతి వనాలు, హరితహారం, లేబర్ అచీవ్ మెంట్ తదితర అంశాల పురోగతిపై సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం హరితహారంలో భాగంగా జిల్లాలో కోటి మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ప్లాంటేషన్ లక్ష్యాన్ని పెంచాలన్నారు. ప్రతి గ్రామం పచ్చదనంతో నిండేలా దట్టమైన మొక్కలతో ఆకర్షణీయంగా రూపొందించాలన్నారు.

పక్కాగా ప్రణాళిక చేసుకుని అన్నిచోట్ల అవెన్యూ ప్లాంటేషన్ పూర్తిచేయాలన్నారు. ఎస్టిమేషన్స్ వంద శాతం జనరేట్ కావాలని, 15 రోజులలోగా గుంతలు తవ్వి సిద్ధం చేయాలని ఎంపీడీఓలకు సూచించారు. అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు 8 ఫీట్లకు తక్కువ కాకుండా ఉండాలన్నారు. ఆగస్టు మాసం చివరి నాటికి ప్లాంటేషన్ పూర్తి కావాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామపంచాయతీలో వెల్కమ్, థ్యాంక్యూ అన్న బోర్డులు పెట్టాలని సూచించారు. అన్ని ప్రభుత్వ సంస్థల్లో పెద్ద మొత్తంలో మొక్కలు నాటాలని తెలిపారు. వాచ్ అండ్ వార్డ్ ను విధిగా ఏర్పాటు చేయాలని, బయోఫెన్స్ పై దృష్టి సారించాలని సూచించారు.జూలై 28 లోగా పల్లె ప్రకృతి వనాలు వంద శాతం పూర్తి కావాలని సూచించారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఒక ఎకరం స్థలంలో ఏర్పాటు చేయాలని, అన్ని చోట్ల వెంటనే పనులు మొదలుపెట్టి జూలై,20 లోగా పూర్తి కావాలన్నారు. ఎంపీడీవో, ఎం పీ ఓ, ఏ పీ ఓ లుటీ

23

పార్లమెంటరీ కమిటీ

– బి.ఎస్.రాములు
సామాజిక తత్వవేత్త
తొలి ఛైర్మన్, టీసీ కమిషన్, తెలంగాణ రాష్ట్రం
సెల్: 8331966987

ఐఏఎస్‌పై ఆశ వదులుకున్న మానస చిన్నన్నయ్య మనోహర్ పత్రికలకు వ్యాసాలు రాసి పంపే సిండికేట్‌లో ఈ మధ్యనే చేరినట్టున్నాడు. అప్పుడప్పుడు ఇంగ్లీషులో రాసి పంపిస్తుంటే ఎక్కడెక్కడో పత్రికల్లో దేశవ్యాప్తంగా వివిధ భాషల్లో అచ్చవుతున్నాయి.

న్యూఢిల్లీలో పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి కల్పన గురించి ఏదో జాతీయ సెమినార్‌కు ప్రొఫెసర్ లక్ష్మీపతి రావడంతో ప్రిన్సిపాల్ రామచం ద్రయ్య చిన్న కొడుకు, మానస చిన్నన్న మనోహర్ వెళ్లి కలిశాడు. సెమినార్‌లో తన పేపర్ చదివిన తర్వాత కాసేపు మాట్లాడుకుందామని బయటకు నడిచాడు ప్రొఫెసర్ లక్ష్మీపతి. యుజిసితోపాటు రెండు మూడు పనులు పెట్టుకొని ఢిల్లీ వచ్చినట్టున్నాడు ప్రొఫెసర్ లక్ష్మీపతి. ప్రొఫెసర్ లక్ష్మీపతిని ఇంటర్వ్యూ చేసి వ్యాసంగానో, ఇంటర్వ్యూగానో పంపిద్దామనుకున్నట్టున్నాడు మనోహర్.

"మన దేశం యూరప్, అమెరికాల్లాగ ఎదగడానికి ఎంత కాలం పడుతుంది అంకుల్" అంటూ ప్రశ్నించాడు మనోహర్.

"అంత అభివృద్ధి మనకు అవసరం లేదు" అన్నాడు లక్ష్మీపతి.

"ఎందుకు అవసరం లేదు".

"ఎందుకంటే వాళ్ల జనాభా తక్కువ. దేశ వైశాల్యం ఎక్కువ. మనకు రోడ్లు అవసరమే కానీ, అమెరికాలోలాగ అన్ని 16 లైన్ల రోడ్లు అక్కరలేదు. అన్నికార్లు అక్కరలేదు. ఉదా॥కు ఎ.పి. ఎక్స్‌ప్రెస్‌లో రెండువేల మంది ఢిల్లీకి పోవచ్చు. ఇట్లా రోజుకు ఆరు ట్రైన్‌లు వేసుకుంటే రోజుకు 12 వేలమంది ఢిల్లీకి పోవచ్చు. అదే అమెరికాలో అయితే 12 వేల కార్లు, పెద్ద రోడ్లు అవసరమవుతయి. అందువల్ల మన పద్ధతిలో మనం ఆలోచించు కోవాలె" అన్నాడు లక్ష్మీపతి.

"యూరప్, అమెరికాల్లో 75 శాతం మిలియనీర్లు, బిలియనీర్లు మొదటి తరం నుంచే ఎదిగిన్రు. మన దేశంలో 25 శాతమైనా మొదటితరం జనరేషన్ నుంచి ఎదగడం లేదు. అలా ఎందుకు జరుగుతుందంటరు?" ప్రశ్నించాడు మనోహర్.

"ఆ దేశాల్లో గత 200 సంవత్సరాలుగా అనేక ఆవిష్కరణలు జరిగినయి. పారిశ్రామిక అభివృద్ధి వేగవంతమైంది. అలా వాళు మొదటి తరం నుండి ఎదుగుతూ వస్తున్నరు. మన వద్ద సైన్స్ ఆవిష్కరణలు జరిగి ఉంటే మన దేశంలో కూడా 75 శాతం మిలియనీర్లు, బిలియనీర్లు మొదటి తరం నుండే ఎదిగి ఉండే వాళ్లు. అది జరగకపోవడం వల్ల వ్యాపారం ద్వారా కొందరు ఎదుగుతున్నరు. ఎవరికి వనరులపై ఆధిపత్యం ఉంటుందో వాళ్లే ఎదుగు తున్నరు. పరిశోధనలు, ఆవిష్కరణలు ఊహాశక్తికి, సృజనాత్మకతకు సంబంధించినవి. అవి ఈ దేశంలో వికసించకపోవడం వల్ల ఇతర దేశాల నుండి టెక్నాలజీని దిగుమతి చేసుకుని అదివరకే ఉన్న సంపన్నులు, పారిశ్రామిక వేత్తలు ఎదుగుతున్నరు. మన దేశంలో కూడా ఇన్నోవేషన్ పెరిగితే మొదటి తరం నుండి వేలాది మంది ఎదుగుతరు" అంటూ వివరించాడు ప్రొఫెసర్ లక్ష్మీపతి.

మరో నలుగురు వచ్చి చేరారు. అ చర్చ, తెలుగు భాష అర్థంకాక ఆశ్చర్యంగా వీరినే చూస్తున్నారు. అది గమనించి ఇంగ్లీషులో, హిందీ కలగలిపి మాట్లాడడం ప్రారంభించారు.

''1991 నుంచి ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు ప్రయివేటీకరణకు మొగ్గు చూపుతున్నయి. బ్యాంకుల పాత్ర పెరుగుతున్నది. డిపాజిట్లు సేకరించ డంలో ఉత్సాహం చూపాలని మేనేజ్‌మెంట్ కోరుతున్నది. అదే సమయంలో ఎక్కడ డిపాజిట్లు సేకరిస్తున్నారో అక్కడే స్థానికంగా 90 శాతం లోన్లుగా ఇచ్చి స్థానిక ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని మన కేంద్ర నాయకులు కోరితే ససేమిరా అంటున్నరు. అన్ని మెట్రోపాలిటన్ సిటీలకు ముఖ్యంగా ముంబయికి, షేర్ మార్కెట్‌కు అపార్ట్‌మెంట్స్, కార్లు లోన్లకు, బడా పారిశ్రామిక వేత్తల లోన్లకు, వాళ్ళ షేర్లు కొనడానికి లక్షల కోట్ల రూపాయలు తరలిస్తున్నరు. ప్రజల సొమ్మును ప్రజలకు అప్పులుగా ఇవ్వడానికి నిరాక రిస్తున్నరు. కనీసం ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా ఈ విషయం పట్టించుకోవడం లేదు. స్థానికంగా అప్పులిస్తే వాటి రికవరీ బాధ్యత ఆ బ్రాంచి స్టాఫ్‌దే అని భయపెడుతున్నరు. వేల కోట్లు బడా పారిశ్రామిక వేత్తలు లోన్లు ముంచితే వాళ్ళను అడిగే వాళ్ళు లేరు. చిన్న లోన్లు ఇస్తే బ్యాంకు ఉద్యోగులను ఇరికిస్తున్నరు. బ్యాంకులు మధ్యతరగతి ప్రజలనుండి డబ్బును వడ్డీ ఆశ చూపి సేకరిస్తూ ఇలా బడా పారిశ్రామికవేత్తల చేతుల్లో పోస్తున్నరు... ఎక్కడ చూసినా దోపిడీయే..." అంటూ మనోహర్ చర్చకు దిగాడు. అన్నయ్య మనోజ్‌కు బ్యాంకులు లోన్లు ఇవ్వకుండా ఎలా తిప్పారో గుర్తు చేశాడు.

ఆ చర్చలో పాల్గొంటూ ఆ బృందంలో ఎవరో సీరియస్‌గా వాదించారు.

"సర్! ఈ ప్రైవేటీజేషన్, గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ వల్ల స్వేచ్ఛ పెరిగిందని స్వేచ్ఛా మార్కెట్ పెరిగిందని అంటున్నరు. ఈ స్వేచ్ఛా మార్కెట్ అంటే పారిశ్రామికవేత్తలు తమ ప్రోడక్ట్స్‌ని, సర్వీసెస్‌ని ఎక్కడ పడితే అక్కడ ఏ రేటుకు పడితే ఆ రేటుకు ఇష్టమొచ్చినట్టు అమ్ముకునే స్వేచ్ఛ తప్ప మనకు వచ్చిన స్వేచ్ఛ ఏముంది? మనకు నచ్చిన ఉద్యోగం చేసే అవకాశముందా? మనకు నచ్చినంత జీతం ఇచ్చే వాళ్ళెవరున్నరు? పార్ట్‌టైమ్ జాబ్‌లు, అవుట్ సోర్సింగ్ జాబ్‌లు అంటూ గవర్నమెంట్ కూడా పూర్తి జీతాలు ఇవ్వకుండా ప్రైవేట్ సంస్థలా ప్రవర్తిస్తోంది. పర్మినెంట్ చేయరట...! లక్షల ఉద్యోగాలు నింపకుండా రద్దు చేసుకుంటూ వస్తున్నరు. జనాభా రెట్టింపయితే ఉద్యోగాలు రెట్టింపు కావాలె. ప్రభుత్వ ఆదాయం నాలుగైదు రెట్లు పెరిగింది. ఉద్యోగాలు కనీసం జనాభా ప్రకారం రెట్టింపు కావాలె. కానీ ఉన్న ఉద్యోగాలు నింపకుండా రద్దు చేసుకుంటూ వస్తున్నరు. ప్రతీది ఉచితం నుండి పేమెంట్‌గా మార్చు తున్నరు. అన్నీ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులుగా మార్చేస్తున్నరు. హాస్పటల్స్‌లో అన్నిటికీ బిల్లులే. అన్నిటికీ పన్నులే... అయినప్పుడు ప్రభుత్వం వసూలు చేస్తున్న పన్నులన్నీ ఏమైపోతున్నయి? వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయాన్ని ఏం చేస్తున్నరు? మనలాంటి జీతం మీద ఆధారపడి బతికే మధ్య తరగతికి ఉద్యోగాలే ఆధారం కదా! కాంట్రాక్టర్లు, పారిశ్రామిక వేత్తలు బలుస్తున్నరు." ఆయన ఆవేశంగా ప్రశ్నించాడు.

ప్రొఫెసర్ లక్ష్మీపతి అదంతా నిజమేనంటూ "వృధా ఖర్చులు, అవినీతి పెరిగిపోతున్నది. జడ్ కేటగిరి సెక్యూరిటీ కోసం ప్రధానమంత్రికి, ముఖ్యమంత్రికి రోజుకు కోటి రూపాయల పైనే ఖర్చు చేస్తున్నరు. ఇంకా ఎక్కడికక్కడ బందోబస్తుకు మరిన్ని కోట్లు. ప్రజాప్రతినిధులకు ఇంత అట్టహాసం ఖర్చు. ఉద్యోగస్తులకేమో పీరియడ్‌కు ఇంత అని కట్టిస్తున్నరు. పాపం లెక్చరర్‌లకు నెలకు నాలుగు వేలు కూడా వస్తలేవు. అది కూడా తొమ్మిది, పది నెలలే. ఎంతో కష్టపడి, ఎంతో ఖర్చు చేసి ఉన్నత విద్య అందుకున్నంక ఉద్యోగం లేకపోతే ఎలా బతుకుతరు?... అజంజాహి మిల్లు, ప్రాగాటూల్స్, ఐడిపిఎల్, ఆల్విన్ వంటి వందలాది పరిశ్రమలను ఈ టిడిపి వచ్చిన్నుంచి మూసేస్తున్నది. లక్షలాది మంది ఉద్యోగులు రోడ్డు మీద పడుతున్నరు. తెలంగాణ ప్రజలను ఆగం చేస్తున్నరు. ఉన్న కాడికి వాళ్లు తరలించుకు పోతున్నరు. హైదరాబాద్‌నంతా ఆక్రమిస్తున్నారు. ఇవి రాజకీయాలు కావు. రాజకీయాల పేరిట వ్యాపారాలు చేస్తున్నారు. వేలకోట్లు సంపాదిస్తున్నరు."

ఆ గుంపులోంచి మరొకరు చర్చకు దిగారు.

"సర్! రాజకీయాల్లో డబ్బు పాత్ర పెరుగుతున్నది. డబ్బున్న వాళ్లే రాజకీయాల్లో చేరుతున్నరు. లక్షలు ఖర్చు పెట్టి కోట్లు సంపాదిద్దామను కుంటున్నరు. కోట్లు ఖర్చు పెట్టి అంతకు పది రెట్లు సంపాదిద్దామను కుంటున్నరు. నిజంగా ప్రజలకు సేవ చేద్దామని రాజకీయాల్లో దిగిన వాళ్ళకి స్థానం లేకుండా పోతున్నది. ఇదంతా గ్లోబలైజేషన్, ప్రైవేటీజేషన్, లిబరలైజేషన్ పరిణామంలో భాగంగా పెరిగిపోతున్నది. ప్రభుత్వం డబ్బుతో స్థాపించిన పరిశ్రమలను పదోవంతు ధరకు తమ వారికి అమ్మి దాన్ని ప్రైవేటీకరణ అంటున్నారు. స్వేచ్ఛా మార్కెట్, స్వేచ్ఛాయుత ద్రవ్య చలామణి, పెట్టుబడుల ప్రవాహం జరుగుతున్నది. స్వేచ్ఛ వాళ్ళకు వచ్చింది. మనకు వున్న స్వేచ్ఛ హరించింది. ప్రభుత్వం తన బాధ్యతలను వదిలేస్తున్నది."

"సర్! అన్నిటికన్నా ముఖ్యంగా వారసత్వ హక్కు తొలగించాలి. అన్ని సమస్యలకు వనరుల మీద, సంపద మీద వారసత్వపు హక్కు ఉండటం ప్రధాన కారణం. ఈ పద్ధతి చాలా మంది స్వేచ్ఛను హరిస్తు నూతన తరాల ఎదుగుదలను అడ్డగిస్తున్నది. సంపాదించిన సంపదలో అమెరికాలో పలె కొద్ది శాతమే వారసత్వానికి తల్లిదండ్రులు వారు రాసిస్తేనే చెందాలి. ఇది చాలా సమస్యలను పరిష్కరిస్తుంది. అవినీతిని తగ్గిస్తుంది. పిసినారితనంతో సంపదను కూడబెట్టే బదులు ప్రజోపయోగానికి తన శక్తి సామర్థ్యాలను, సంపదను వినియోగిస్తారు. అందువల్ల సంపదపై, ఆస్తిపై వారసత్వపు హక్కును తొలగించడం అవసరం" అంటూ మరొకరు వాదించారు.

అలా చర్చలు సాగుతూనే వున్నాయి. పార్లమెంటరీ కమిటీ మీటింగ్ సమయం సమీపించడంతో ప్రొఫెసర్ లక్ష్మీపతి, మనోహర్ అక్కడనుండి బయలుదేరారు.

×××

అక్కడకు చేరేసరికి పార్లమెంటరీ కమిటీ మీటింగ్ ఇంకా మొదలు కానట్టుంది. అందరు వచ్చినట్టు లేరు. అక్కడికి వచ్చినవాళ్లు ముందు హాల్లో కూర్చొని మాట్లాడుకుంటున్నారు. మనోహర్ తనను తాను పరిచయం చేసుకొని, ప్రొఫెసర్ లక్ష్మీపతిని పరిచయం చేసి ఆ చర్చలో మునిగిపోయారు. కె.కె. జైన్, ఎస్.కె. అగర్వాల్ వంటి పారిశ్రామికవేత్తలు, సిఈవోలు కూడా వచ్చినట్టున్నారు.

కాలక్షేపంగా మొదలైన చర్చలు వాడిగా, వేడిగా ఊపందుకున్నాయి. తమ ప్రాంతం స్వేచ్ఛగా ఎదిగే అవకాశం లేదని, మొత్తం ప్రపంచంతో కలిసి సాగుతూ తమ ఇష్టాయిష్టాల ప్రమేయం లేకుండా ఆ పరిధిలోనే తమ ఇష్టాయిష్టాలను, స్వేచ్ఛను పరిమితం చేసుకోవాల్సి వుంటుందని గమనించారు. ఈ పరిమితిలోనే తమ స్వేచ్ఛను, ఇష్టాయిష్టాలను పరిమితం చేసుకోక తప్పదని చర్చించారు. కుటుంబాలు, వ్యక్తులు కూడా స్వేచ్ఛగా తమ ఇష్టాయిష్టాలకు అనువుగా బతకడం, ఎదగడం సాధ్యం కాదని ప్రపంచ మార్కెట్ శక్తులు, ప్రభుత్వాలు, సామాజిక అవసరాలు, సైన్సు, టెక్నాలజీ, అందుబాటు, అవకాశాలు అనేవి అనేక పరిమితులను విధిస్తున్నాయని అవగాహనకు వచ్చారు. ప్రొఫెసర్ లక్ష్మీపతి మాట్లాడుతూ...

"చైనా, జపాన్, యూరప్, అమెరికాల నుండి టెక్నాలజీ, సరుకులు, విమానాలు, కార్లు, యుద్ధ ట్యాంకులు, యుద్ధ విమానాలు మనోళ్లే అనుమతిస్తున్నారు. డబుల్ రేట్లకు కొని కమిషన్‌లు కొట్టి బయటవి బయటనే స్విస్ బ్యాంకుల్లో, మారిషస్‌లో దాచుకుంటున్నరు. మన వనరులను వినియోగంలోకి తెచ్చే ప్రణాళికలు వేయడం లేదు. మన నాయకులవి, పారిశ్రామికవేత్తలవి కమిషన్ బతుకులైపోయినయి. అసెంబ్లిగ్ చేసి బ్రాండ్ నేమ్ పెట్టుకొని మంది సరుకులు తమ సరుకులుగా అమ్ముకుంటున్నారు. మనం స్వయంగా స్వావలంబనతో ఎదగాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టుదలతో ఉన్నప్పుడే సాధ్యం. వాటికి మన ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదల అంతిమ లక్ష్యంగా ఉన్నప్పుడే ఇది సాధ్యం. ఎవరికి వారు స్వార్థం చూసుకుంటున్నరు." అన్నాడు ప్రొఫెసర్ లక్ష్మీపతి.

పారిశ్రామికవేత్త కె.కె. జైన్ మాట్లాడుతూ... ప్రొఫెసర్ లక్ష్మీపతితో ఏకీభవిస్తూనే కొన్ని విషయాల్లో విభేదిస్తూ అన్నాడు...

"ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ లేని సమాజం ఎదగదు. ప్రజల వద్ద ఎన్ని మానవ వనరులు వున్నా, ప్రకృతి వనరులున్నా అవన్నీ ముడి పదార్థాలే. వాటిని ఉపయోగించుకొని ఉత్పత్తి, నైపుణ్యంతో ఆధునిక టెక్నాలజీతో ఉత్పత్తులు చేసి మార్కెట్ చేసినప్పుడే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. సంపద పెరుగుతుంది. అలా ఆయా ప్రాంతాలను, రాష్ట్రాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేసినప్పుడే ఆ ప్రాంతాలు ఎదుగుతాయి. ఎక్కడ పరిశ్రమలు పెడతారో అక్కడి ప్రజలు అభివృద్ధి చెందుతున్నరు. ఎన్ని వనరులున్నా ఆదివాసీలు గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఏమైనా అభివృద్ధి చెందుతున్నరా? మనం మన దేశంలో పెట్టుబడిని, స్కిల్స్‌ని, టెక్నాలజీని ఎన్నో రకాలుగా సంపాదించి ఫారెన్ కంట్రీస్ కొలాబరేషన్‌తో పరిశ్రమలను స్థాపిస్తున్నాం. పారిశ్రామికంగా ఎదిగితేనే దేశం సంపన్నమవుతుంది. అభివృద్ధి చెందుతుంది. కేవలం జనాభా వున్నంత మాత్రాన, వనరులు వున్నంత మాత్రాన ఏ ప్రాంతం, ఏ దేశం కూడా అభివృద్ధి చెందదు."

అలా అలవోకగా కె.కె. జైన్ ఇంగ్లీషులో ధారాళంగా మాట్లాడుతుంటే పారిశ్రామిక వేత్తలకు ఇంగ్లీషు ఇంతబాగా వస్తుందా అని ఆశ్చర్యపోయాడు మనోహర్.

మరో పారిశ్రామికవేత్త ఎన్.కె. అగర్వాల్ మాట్లాడుతూ... చర్చను మరిన్ని కొత్త అంశాల్లోకి లాక్కుపోయాడు. ఆయన చర్చిస్తూ...

"పెట్టుబడికి వర్గ స్వభావం లేదు. పెట్టుబడిపై ఉండే యాజమాన్యం యొక్క స్వభావమే పెట్టుబడి స్వభావాన్ని నిర్దేశిస్తుంది. కత్తి, తుపాకీ, ఎవరి చేతిలో వుంటే వారి స్వభావాన్ని అనుసరించి అవి పని చేస్తయి. పెట్టుబడి కూడా అంతే. మంచివాళ్ల చేతుల్లో మంచి లక్ష్యాలకు అనుకూలంగా పెట్టుబడి సామాజిక ప్రయోజనాన్ని, సామాజిక అభివృద్ధిని సాధిస్తుంది. అందుకే ప్రభుత్వాల ద్వారా సామాజిక ప్రయోజనం కోసం పెట్టుబడులు పెట్టాలని, పరిశ్రమలు పెట్టాలని కోరుతుంటరు. ప్రభుత్వాలు పెట్టుబడిదారులను, పారిశ్రామిక వేత్తలను సమాజ ప్రయోజనాలకు అనువుగా ఉత్పత్తి, సేవలు అందించాలని కోరుతుంది. సమాజానికి అవసరమైన వాటిని ప్రోత్సహించ డానికి సబ్సిడీల ద్వారా, పన్ను మినహాయింపు ద్వారా, టాక్స్ హాలిడే ద్వారా తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తుంది." అంటూ పారిశ్రామికవేత్త ఎన్.కె. అగర్వాల్ వాదించాడు.

ఎస్.కె. అగర్వాల్‌ను సమర్థిస్తూ కె.కె. జైన్ మరింత ఉత్సాహంగా మాట్లాడుతూ చిన్నపాటి ఉపన్యాసమే ఇచ్చాడు...

"సర్! ఆ మాటకొస్తే పెట్టుబడి లేకుండా పారిశ్రామిక విప్లవం సాధ్యం కాదు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఏర్పడకుండా పారిశ్రామిక సరుకుల ఉత్పత్తి సాధ్యం కాదు. సంపద సృష్టినే వ్యతిరేకించం సరైంది కాదు. సంపద ఎవరి చేతుల్లో కేంద్రీకృత మవుతున్నదీ అనే దాని పట్ల వ్యతిరేకత వుండాలె గానీ సంపద పట్లే వ్యతిరేకత వుండకూడదు. సంపదను సృష్టించాలె. మానవ శ్రమ శక్తి, సైన్స్, టెక్నాలజీ మునుపెన్నడూ లేనంత సంపదను సృష్టిస్తున్నది.

ఈ సంపద కొందరి చేతుల్లో పోగు పడుతున్నది. కమ్యూనిస్టులు చెప్పే పద్ధతిలో ఈ సంపద కమ్యూనిస్టు నాయకుల చేతుల్లో పోగు పడుతుంది. ఐఏఎస్ ఆఫీసర్లకు బదులుగా ఆయా పరిశ్రమలకు కమ్యూనిస్టు పార్టీ నాయకులు అధికారులుగా, మేనేజర్లుగా వుంటరు. టాటాలు, బిర్లాల స్థానంలో కమ్యూనిస్టు నాయకులు సంపదపై, పరిశ్రమలపై ఆధిపత్యం చెలాయిస్తరు.

అలా కమ్యూనిస్టు నాయకులు వనరులపై ఆధిపత్యం సంపాదిస్తరు. ఆ తర్వాత దాని మీద వ్యక్తిగత సంపాదన ఆశ పుట్టింది. దాంతో రష్యా, చైనాల్లో తిరిగి ప్రైవేటు పారిశ్రామిక రంగం రూపుదిద్దుకుంది. ఒకనాటి కమ్యూనిస్టు నాయకులు, వారిపిల్లలు ఆయా పరిశ్రమల యజమానులయిన్రు. అలా అధికారం ద్వారా వేల కోట్లకు ఎదిగిన్రు. యూరప్, అమెరికాల్లో, జపాన్‌లో జరిగింది కూడా ఇదే. రష్యా, చైనాల్లో జరిగింది కూడా ఇదే. అధికారం ద్వారా సంపాదించడం, ఆ సంపాదనను పెట్టుబడిగా మార్చడం, మళ్లీ సంపాదించడం. ఉత్పత్తులు, సంపద, అధికారం ఎంత కేంద్రీకృతమైతే అంతగా సామ్రాజ్యాలు విస్తరించినయి. ఇదంతా అధికారం ద్వారానే సాధ్య పడింది. యుద్ధాలన్నీ అధికారం కోసమే కదా జరిగినవి?" అంటూ శ్వాస తీసుకుంటూ ఆగాడు కె.కె. జైన్. తన అభిప్రాయాలపై ఎలా ఫీలవుతున్నారో అందరి వైపు కలయచూశాడు. కె.కె. జైన్ వాగ్ధాటికి మిగతా వారి ముచ్చట్లు ఆగిపోయాయి. ప్రొఫెసర్ లక్ష్మీపతి పారిశ్రామిక వేత్తలు తమను తాము సమర్థించుకుంటూ, సోషలిస్టు భావజాలాన్ని ఖండిస్తూ సాగిస్తున్న... ఆ చర్చ ఎటో పోతోందని మళ్లీ మొదటికి వస్తూ అన్నాడు...

"అసలు విషయం ఏమిటంటే.. మనిషి మౌలిక స్వభావం మారాలి. స్వార్థాన్ని వదిలేసుకుంటే దేశం ఎంతో బాగు పడుతుంది. స్వార్థమే అన్ని అనర్థాలకు మూలం. రాజకీయ అధికారాన్ని స్వార్థానికే ఉపయోగించుకుం టున్నరు. అందుకే చైనా కన్నా ముందు స్వాతంత్ర్యం తెచ్చుకున్న మన దేశం చైనా కన్నా ఎంతో వెనుకబడి పోయింది" అన్నాడు ప్రొఫెసర్ లక్ష్మీపతి.

పెట్టుబడికి వర్గ స్వభావం లేదు. కుల స్వభావం లేదు. జాతి స్వభావం లేదు అని చెప్పడం మనోహర్‌కు మింగుడు పడలేదు. మనోహర్ ఆ మాటను తీవ్రంగా వ్యతిరేకించాడు. దాంతో కె.కె. జైన్ అసహనానికి గురయ్యాడు. అక్కడున్నవారు రెండు పక్షాలుగా చీలిపోయారు. వాదోపవాదాలు పెరిగాయి. ఎవరూ తగ్గలేదు. ఒక్క చర్చతోనే ఇంతకాలందాకా ఏర్పర్చుకున్న అభిప్రాయాలు ఎవరూ అకస్మాత్తుగా మార్చుకోలేరని చెప్తూ అందర్నీ సందాయిస్తూ అన్నాడు ప్రొఫెసర్ లక్ష్మీపతి. మనోహర్‌ను సముదాయిస్తూ రెండవ వైపును కూడా అర్థం చేసుకోవాలని కోరాడు.

"సరే.. మనోహర్! అసలు విషయానికి వద్దాం. మన దేశంలో, మన రాష్ట్రంలో ఆయా పరిశ్రమలు, భూములు, కాంట్రాక్టులు, ప్రాజెక్టులు ఎవరి యాజమాన్యంలో వున్నయి అనేది చాలా ముఖ్యమైన అంశం. అలాగే సంస్కృతిపై, భావజాలంపై, మతంపై ఎవరి ఆధిపత్యం కొనసాగుతున్నదనేది మరింత ముఖ్యమైన అంశం. ఎందుకంటే మనిషిని సంస్కృతి, భావజాలమే వ్యక్తిత్వాన్ని, సంస్కారాన్ని, స్వభావాన్ని నిర్దేశిస్తుంది. మన దృష్టిని, జీవిత లక్ష్యాలను ఇవే నిర్ణయిస్తయి. అందువల్ల సంస్కృతిపై, మతంపై, భావజాలంపై వుండే అధికారం వనరుల మీద వుండే అధికారం అన్నిటికన్నా ప్రభావశీల మైనది. ప్రధానమైనది" అన్నాడు ప్రొఫెసర్ లక్ష్మీపతి.

ఇండస్ట్రియలిస్ట్ ఎస్.కె.అగర్వాల్ మళ్లీ కల్పించుకుంటూ అన్నాడు...

"ప్రొఫెసర్ సాబ్! మీతో ఏకీభవిస్తున్న. అయితే మీ ప్రాంతం అభివృద్ధి కావాలంటే సాగునీటి ప్రాజెక్టులతో పాటు పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందాలె. విద్యారంగం ఎదగాలె. అవసరమైన స్కిల్స్ మీ ప్రాంతంలోనే డెవలప్ చేసుకోవాలె. అక్కడే మా పారిశ్రామిక వేత్తల పాత్ర ప్రాధాన్యత ఏమిటో మీరు అర్థం చేసుకోవాలె. పారిశ్రామిక వేత్తలను గౌరవించి, ఆహ్వానించకుండా, వారికి తగిన సౌకర్యాలు కల్పించకుండా మీప్రాంతం ఎలా అభివృద్ధి అవుతుంది?" అన్నాడు ఎస్.కె. అగర్వాల్.

"అగర్వాల్ సాబ్! మా ప్రాంతం నుంచే పారిశ్రామికవేత్తలు ఎదిగి అభివృద్ధి పర్చుకోవచ్చు కదా!" అంటూ ప్రొఫెసర్ లక్ష్మీపతి వైపు తిరిగి ''అంకుల్ సాంప్రదాయక వృత్తుల్లో మధ్య తరగతిగా ఎదిగే విధంగా ఎందుకు గిట్టుబాటు లభించడం లేదు? ప్రభుత్వం తలచుకుంటే ఇది సాధ్యం కాదా?... జపాన్, కొరియా, చైనా అభివృద్ధి నమూనాలు మనకు ఉపయోగపడయా?" అని అన్నాడు మనోహర్.

"ఆ అభివృద్ధి నమూనాల్లో అందరూ అభివృద్ధి చెందిన్రా? మనం నూతన అభివృద్ధి నమూనాను చేపట్టాలె... 1970 తర్వాత ఈ కొత్త ఫినామినా ప్రారంభమై 1990 తర్వాత గ్లోబలైజేషన్, లిబరలైజేషన్, ప్రైవేటీజేషన్‌తో ఇది మరింత విస్తరించి కొత్త దశలోకి మారింది. దీన్నుంచి నూతన అభివృద్ధి నమూనా సాధించాలె" అన్నాడు లక్ష్మీపతి.

ఎస్. కె. అగర్వాల్ మాట్లాడుతూ మీ ప్రాంతంలో కూడా పారిశ్రామిక వేత్తలు ఎదుగుతున్నారని తమకు అవకాశాలు లేకుండా ఎలా చేస్తున్నారో అనేక ఉదాహరణలు ఇస్తూ వచ్చాడు. సిమెంట్ పరిశ్రమలో, ఫార్మా పరిశ్రమలో ఎలా మీవాళ్లే ఎదుగుతున్నారో చెప్పుకుంటూ వచ్చారు.

వాళ్లంతా తెలంగాణావాళ్లు కాదని, ఆంధ్రావాళ్లు అని, రాయలసీమ వాళ్లు అని, తెలంగాణ అంటే ఏయే జిల్లాలో వివరిస్తూ చాలాసేపు చెప్పుకొచ్చాడు మనోహర్.

కె.కె. జైన్‌కు మూడు ప్రాంతాల మధ్య తేడా ఏమిటో అర్థం కాక మీరందరూ ఒక్కటి కాదా అని ప్రశ్నించాడు... అగర్వాల్ జోక్యం చేసుకుంటూ...

"మీ ప్రాంతంలో... సాఫ్ట్‌వేర్, ఐటీ విప్లవంలో ఎందరో వ్యక్తులుగా, స్థానికంగా ప్రారంభమై క్రమంగా ఎదుగుతూ ఎంతగానో విస్తరించిన్రు. యుఎస్‌ఏలో బిల్‌గేట్స్ మైక్రోసాఫ్ట్, ఇండియాలో ఇన్ఫోసిస్, విప్రో మొదలైన సంస్థలు వ్యక్తులుగా ప్రారంభమై లక్షలాది మందికి ఉపాధి కల్పించే సంస్థలుగా ఎదిగినయి. ఇలా అనేక రంగాల్లో సాగుతునే వుంది. నిర్మా పౌడర్ చిన్నగా కుటుంబ కుటీర పరిశ్రమగా ప్రారంభమై దేశ వ్యాప్తంగా విస్తరించలేదా? ఇలా చొరవ, నూతన ఆవిష్కరణలు, సమాజంలోని అవసరాలు, మానవ వనరుల జీతాల రేటు మొదలైనవి స్థానికంగా వ్యక్తుల ద్వారా మొదలై గ్లోబలైజేషన్‌లో గొప్ప సంస్థలుగా ఎదిగే అవకాశం ఇప్పటికీ, ఎప్పటికీ వుంటుంది." అన్నాడు అగర్వాల్.

"మీరేమనుకోకపోతే ఒక మాట..." అంటూ మనోహర్ పారిశ్రామిక వేత్తలవైపు సూటిగా చూస్తూ... "సరళీకరణ అంటే వెయ్యికోట్ల ప్రభుత్వ పరిశ్రమను వందకోట్లకు ప్రైవేటు పరం చేయడమేనా?" ఆవేశంగా అన్నాడు మనోహర్ వారిని తప్పు పడుతున్నట్టుగా... వాళ్లు అదే పనికోసం అక్కడకు వచ్చినట్టున్నారు అనుకున్నాడు మనోహర్.

మనోహర్ కోపంగా అంటున్న ఆ మాటతో అగర్వాల్ నవ్వుతూ...

"నష్టపోతున్న ప్రభుత్వ సంస్థలను, పరిశ్రమలను ప్రభుత్వం ప్రతి ఏటా బడ్జెట్ కేటాయించి కాపాడుకోవడం భారమయిపోయి ప్రైవేటీకరిస్తున్నది. ప్రభుత్వ సంస్థ అనగానే అధికారులు, నాయకులు కలిసి అవినీతి, అక్రమాలతో నిండా ముంచుతున్నరు. ప్రైవేటీకరిస్తే పారిశ్రామిక వేత్తలు అలాంటి లొసుగులన్నింటినీ తొలగించుకొని తిరిగి స్వయంపోషకంగా, లాభదాయ కంగా మార్చుతరు. ఉత్పత్తిని, సంపదను పెంచుతరు. ఉత్పత్తి వ్యయం తగ్గించి లాభాలు తీస్తరు. అందుకని ప్రభుత్వ సంస్థలను ప్రభుత్వమే వదిలించుకుంటున్నది" అన్నాడు.

"అదేంకాదు. ప్రైవేటీకరణ పేరిట బినామీ పేర్లతో అధికారులు, నాయకులు, మంత్రులు సంస్థలను తమ పేరిట బదలాయించుకుంటున్నరు. మీలాంటోళ్లకు ఇస్తే కమిషన్‌లు కొట్టి స్విస్ బ్యాంకుల్లో దాచుకుంటున్నరు" అన్నాడు మనోహర్.

''మీరన్నది కూడా నిజమే. పారిశ్రామికవేత్తలు పార్టీలకు ఊరికే పార్టీఫండ్ ఇస్తరా? మామూళ్లు, కమిషన్‌లు లాభం వస్తేనే కదా ఇచ్చేది" అన్నాడు కె.కె. జైన్.

ఎవరో కేంద్రమంత్రి, ఆయనతోపాటు కేంద్రమంత్రి కార్యదర్శి, ఒకరిద్దరు సిబ్బంది, సెక్యూరిటీవాళ్లు రావడంతో చర్చలు ఆగిపోయాయి. కేంద్రమంత్రి లోపలి గదిలోకి వెళ్లిపోయాడు. కాసేపటికి బయట ఉన్నవారిని లోపలికి రమ్మని పిలిచారు. అందరు లోపలికి నడిచారు. కాసేపు పరిచయ పరామర్శలు సాగిన తర్వాత, తాము వచ్చిన విషయం వివరించాడు ప్రొఫెసర్ లక్ష్మీపతి.

"మా కృష్ణ, గోదావరి నదుల మీద తెలంగాణాలో ప్రాజెక్టులు కట్టకుండా ఆంధ్ర ప్రాంతంలో నీళ్లు తరలించుకుపోయి పంటలు పండించుకుంటన్నరు. తెలంగాణలో భూములన్నీ నీళ్లు లేక కరువులు... పాలమూరు నుండి సగం జనాభా ఊర్లు విడిచి దేశాలు పట్టుకుని తిరుగు తున్నరు. గోదావరి, కృష్ణ నీళ్లు సముద్రం పాలయితున్నయి. ఏడాదిలో ప్రవహించే నదుల నీళ్లలో వారం రోజుల నీళ్లకు కూడా ప్రాజెక్టులు కడతలేరు. మా దగ్గర బొగ్గును తీసుకపోయి ధర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు పెట్టుకుం టున్నరు. ఉన్నత ఉద్యోగాలన్నీ వాళ్లే ఆక్రమిస్తున్నరు. పాలసీలన్నీ వాళ్లే నిర్ణయి

దిగొస్తున్న టమాట ధర.. వారం క్రితం దాకా 54కు కిలో ఇప్పుడు 26కే కిలో

హైదరాబాద్, జూన్ 28:రెండు నెలలుగా కొండెక్కిన టమాట ధర దిగివస్తోంది. హైదరాబాద్ నగరంలో టమాట ధర తగ్గింది. వారం క్రితం వరకు కిలో టమాట ధర రూ.54 పలకగా? రెండు, మూడు రోజులుగా ధర సగానికి పడిపోయింది. ప్రస్తుతం కిలో టమాటను రూ.26కే వ్యాపారులు విక్రయిస్తున్నారు. స్థానిక వ్యాపారులు టమాటను ఢిల్లి మార్కెట్‌కు ఎక్కువగా తరలించడంతో కొరత ఏర్పడి ధరల పెరుగుదలకు దారితీసిందని చిల్లర వ్యాపారులు చెబుతున్నారు.

ఈ వానాకాలం సీజన్‌లో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వివిధ రకాల కూరగాయలు అందుబాటులోకి వచ్చాయి. వారంక్రితం నగరంలోని రైతు బజార్లలో రూ.50కి కిలో ఉన్న పచ్చిమిర్చి ధర ఇప్పుడు రూ.45కు పడిపోయింది. ఆలుగడ్డ, ఉల్లిగడ్డ, దొండకాయి, క్యాలీఫ్లవర్ రేటు కూడా వారం క్రితంతో పోల్చితే రూ.5దాకా తగ్గినట్లు వినియోగదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నిరుపేదలకే డబుల్ బెడ్రూమ్‌లు



హైదరాబాద్, జూన్ 28:దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. మండల తాసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఘట్‌కేసర్, పీర్జాదిగూడ, బోడుప్పల్ ప్రాంతాలకు చెందిన 575 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కేటాయించేందుకు మంత్రి లక్కీ డ్రా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి డబుల్ బెడ్రూమ్ ఇండ్లను కేటాయిస్తున్నామని, ప్రతి గ్రామానికి 50 నుంచి 70 మంది లబ్ధిదారులకు ఇండ్లు కేటాయిస్తామని చెప్పారు.

పీర్జాదిగూడకు 220 ఇండ్లను ఇస్తామని, ప్రతి పేదవారికి లబ్ధి చేకూరడానికి లాటరీ తీస్తున్నామని తెలిపారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కాలనీల్లో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. లక్షలాది రూపాయల విలువజేసే భూమిలో పెద్ద ఎత్తున దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ డబుల్ బెడ్రూమ్ స్కీంకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఘట్‌కేసర్, పీర్జాదిగూడ, బోడుప్పల్ ప్రాంతాలకు చెందిన నిరుపేద లబ్ధిదారుల కోసం డబుల్ బెడ్రూమ్ ఇండ్లు పూర్తి చేశామని, లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో లక్కీ డ్రా తీసి వారికి ఇండ్లు అప్పజెప్పడం జరుగుతుందని తెలిపారు.

కీసర లబ్ధిదారులకు తర్వాత ఇండ్లు ఇస్తాం..

కీసరలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయిస్తామని మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. కీసరగుట్టలో ఇండ్లున్న వారి పేర్లు కూడా లిస్టులో ఉండటంతో ఈరోజు వాయిదా వేస్తున్నామని తెలిపారు. కీసరలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను కారు, బైక్, ఇల్లు ఉన్నవారికి ఇవ్వమని, ఇండ్లు లేని నిరుపేదలకు మాత్రమే కేటాయిస్తామని తెలిపారు. ఈ ఇండ్లకు సంబంధించి స్థానికంగా ఉన్న పంచాయతీ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు కలిసి లబ్ధిదారుల ఇంటికొచ్చి ఎంపిక చేస్తారని, ఇండ్లు లేనివారికే ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను కేటాయిస్తామని, ఇందులో ఎలాంటి రాజకీయం లేదన్నారు.

గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని నింపండి : కలెక్టర్ సూర్యకుమారి

అమరావతి, జూన్ 28: గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని నింపాలని, నైపుణ్యాన్ని వెలికితీయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి ఆదేశించారు. గ్రామ, మండల స్థాయిలో క్రీడా సంఘాలను ఏర్పాటు చేయటం ద్వారా వివిధ క్రీడాంశాల్లో యువతకు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి స్థానిక ప్రజాప్రతినిధులను, క్రీడాకారులను భాగస్వామ్యం చేస్తూ సంఘాలు ఏర్పాటు చేయాలని, స్థానిక సచివాలయ ఉద్యోగికి సంఘం నిర్వహణ తాలూక బాధ్యతలను అప్పగించాలని చెప్పారు. మంగళవారం తన ఛాంబర్ లో జిల్లా స్థాయి అధికారులతో ఆమె ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేసే క్రీడా సంఘంలో గ్రామ సర్పంచ్, కార్యదర్శి, గ్రామం నుంచి జిల్లా స్థాయిలో ఆడిన క్రీడాకారుడు లేదా స్పోర్ట్స్ అథారిటీకి రూ.50వేలు ఆర్థిక సాయం అందించిన వారు మెంబర్‌గా ఉంటారని, స్థానిక పంచాయతీ పరిధిలోకి వచ్చే పాఠశాల పీఈటీ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. మండల స్థాయి కమిటీలో ఎంపీపీ, తహశీల్దార్, ఎంపీడీవో, ఇతర అధికారులు, క్రీడాకారులు మొత్తం 11 మంది సభ్యులుగా ఉంటారని వివరించారు. సంబంధిత ఇతర వ్యవహారాలను క్రీడా ప్రాధికార సంస్థ, యువజన శాఖలు సమన్వయంతో పర్యవేక్షిస్తాయని పేర్కొన్నారు. జులై ప్రథమ భాగంలోనే సంఘాలను ఏర్పాటు చేయాలని యువజన, క్రీడా ప్రాధికార సంస్థ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో ఉండే నైపుణ్య క్రీడాకారులను గుర్తించి వారికి తగిన తర్ఫీదు ఇచ్చి వారిని మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత క్రీడా సంఘాలపై ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వారికి సరైన తోడ్పాటు అందించటం ద్వారా మంచి యువతగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు మండల, జిల్లా స్థాయిలో స్పోర్ట్స్ మీట్‌లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

జూన్ 30వరకే సింగిల్ యూజ్ ప్లాస్టిక వాడకం

హైదరాబాద్, జూన్ 28: సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ఈ నెల 30వ తేదీతో ముగింపు పలకాలని కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయగా, మున్సిపల్ అధికారులు అందుకు సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం తెలియజేస్తున్న విధానం ప్రకారం బాటిల్స్ డిటర్జెంట్ పేపర్లు, షాంపు ప్యాకెట్లు పాలిథిన్ బ్యాగులు ఫేస్ మాస్కులు కాఫీ కప్పులు తదితర వస్తువులు కూడా బ్యాన్ లిస్టులో ఉండడం కనబడుతుంది. ఇప్పటికి ఇప్పుడుపై నిర్ణయం తీసుకోవడం కాకుండా సంవత్సరం కాలం నుండి రాబోయే పరిస్థితులను తెలియపరుస్తూ ఉంది. స్థానికంగా పనిచేసే అధికారులు ఒకవైపు ప్లాస్టిక్ ఉత్పాదనలు ఒకవైపు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ప్లాస్టిక్ నిషేదం గురించి పత్రికాపరంగా జాగృతి పరిచినప్పటికీ ఎప్పటికప్పుడే సమస్యలు చూపిస్తున్న పరిస్థితి నెలకొంది.

శాశ్వాత పరిష్కారం కోసం ప్రజలకు అవగాన కల్పించాల్సిన అవసరం ఉంది. ప్లాస్టిక్ నిషేదం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం ప్రత్యక్షంగా అమలు చేసే క్రమంలో ఇబ్బందులు ఏర్పడతాయని ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు అవగాహన కల్పించవలసిందిగా పలుమరు కోరుతున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ నిబంధనలు ప్రత్యక్షంగా అమలు చేసే క్రమంలో జరిమానాల పరంపర కాకుండా ప్రజలకు అవగాహన కల్పించి తదనంతరం చర్యలు చేపట్టినట్లయితే ఫలితాలు రావడానికి అవకాశం ఉంటుందని పలువురు కోరుతున్న పరిస్థితి నెలకొంది.

జులై 1 నుండి గుర్తించబడిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం

న్యూఢిల్లీ, జూన్ 28:2022 కల్లా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను దశలవారీగా తొలగించాలని గౌరవనీయులైన భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుకు అనుగుణంగా, భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ 2021 ఆగస్టు 12న ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ సవరణ నిబంధనలు, 2021 ను నోటిఫై చేసింది. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' స్ఫూర్తిని ముందుకు తీసుకువెళుతూ, చెత్తాచెదారం మరియు నిర్వహణలో లేని ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే కాలుష్యాన్ని అరికట్టడానికి దేశం ఒక నిర్ణయాత్మక చర్య తీసుకుంటోంది. 2022 జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా తక్కువ యుటిలిటీ మరియు అధిక లిట్టరింగ్ సామర్థ్యం కలిగిన గుర్తించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకం మరియు వినియోగాన్ని భారతదేశం నిషేధించనుంది.

సముద్ర పర్యావరణంతో సహా భూసంబంధమైన మరియు జల జీవావరణ వ్యవస్థలపై చెత్తతో నిండిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల ప్లాస్టిక్ వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడ్డాయి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వల్ల వచ్చే కాలుష్యాన్ని పరిష్కరించడం అనేది అన్ని దేశాలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన పర్యావరణ సవాలుగా మారింది.

2019 లో జరిగిన 4 వ ఐక్యరాజ్యసమితి పర్యావరణ అసెంబ్లీలో, భారతదేశం సింగిల్-యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల కాలుష్యాన్ని పరిష్కరించడంపై ఒక తీర్మానాన్ని ప్రయోగాత్మకంగా తీసుకుంది, చాలా ముఖ్యమైన ఈ సమస్యపై ప్రపంచ సమాజం దృష్టి సారించాల్సిన తక్షణ అవసరాన్ని గుర్తించింది. యు.ఎన్.ఇ.ఎ 4 వద్ద ఈ తీర్మానాన్ని ఆమోదించడం ఒక ముఖ్యమైన దశ. 2022 మార్చిలో ఐక్యరాజ్యసమితి పర్యావరణ అసెంబ్లీ 5వ సెషన్లో, ప్లాస్టిక్ కాలుష్యంపై ప్రపంచ చర్యను నడిపించే తీర్మానంపై ఏకాభిప్రాయాన్ని అభివృద్ధి చేయడానికి భారతదేశం అన్ని సభ్య దేశాలతో నిర్మాణాత్మకంగా నిమగ్నమైంది.

చెత్తాచెదారంతో నిండిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించడానికి భారత ప్రభుత్వం దృఢమైన చర్యలు చేపట్టింది. నిషేధిత వస్తువుల జాబితాలో ప్లాస్టిక్ కర్రలతో కూడిన ఇయర్ బడ్స్, బెలూన్‌లకు ప్లాస్టిక్ కర్రలు, ప్లాస్టిక్ జెండాలు, క్యాండి స్టిక్స్ , ఐస్ క్రీమ్ స్టిక్స్, అలంకరణ కోసం పాలిస్టైరిన్ (థర్మోకోల్), ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, ఫోర్కులు, స్పూన్లు, కత్తులు, స్ట్రా, ట్రేలు, స్వీట్ బాక్సుల చుట్టూ చుట్టడం లేదా ప్యాకింగ్ ఫిల్మ్, ఆహ్వాన కార్డులు, సిగరెట్ ప్యాకెట్లు, 100 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ లేదా పీవీసీ బ్యానర్‌లు, స్టిరర్లు ఉన్నాయి.

ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సవరణ నిబంధనలు, 2021 ప్రకారం సెప్టెంబర్ 30, 2021 నుండి అమలులోకి వచ్చే విధంగా డెబ్బై ఐదు మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకం మరియు వాడకాన్ని నిషేధించింది. 31 డిసెంబర్ 2022 నుండి అమలులోకి వచ్చే విధంగా నూట ఇరవై మైక్రాన్ల మందం కంటే తక్కువ మందం కలిగిన వాటిపై నిషేధం ఉంటుంది.

పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల నిర్వహణ సవరణ నియమాలు, 2022 ప్రకారం ప్లాస్టిక్ ప్యాకేజింగ్‌పై పొడిగించిన ఉత్పత్తిదారుల బాధ్యతపై మార్గదర్శకాలను ఫిబ్రవరి 16, 2022న తెలియజేసింది. ఎక్స్ టెండెడ్ ప్రొడ్యూసర్ రెస్పాన్సిబిలిటీ (ఇఖఖీ) అనేది ప్రొడక్ట్ జీవితకాలం ముగిసేంత వరకు పర్యావరణపరంగా మంచి నిర్వహణ కొరకు ఒక ప్రొడ్యూసర్ యొక్క బాధ్యత. ప్లాస్టిక్ ప్యాకేజింగ్ వ్యర్థాల వృత్తాకార ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, ప్లాస్టిక్ ప్యాకేజింగ్‌కు కొత్త ప్రత్యామ్నాయాల అభివృద్ధిని ప్రోత్సహించడానికి మరియు వ్యాపారాల ద్వారా స్థిరమైన ప్లాస్టిక్ ప్యాకేజింగ్ వైపు వెళ్లడానికి తదుపరి దశలను అందించడానికి మార్గదర్శకాలు ఫ్రేమ్‌వర్క్ ను అందిస్తాయి.

సూక్ష్మ,చిన్నమరియు మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ మరియు సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ (సిపెట్) మరియు వాటి రాష్ట్ర కేంద్రాలతో పాటుగా సిపిసిబి / ఎస్ పిసిబిలు / పిసిసిల ప్రమేయంతో నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయాల తయారీకి సాంకేతిక సహాయాన్ని అందించడం కొరకు ఓఓఇ యూనిట్ ల కొరకు కెపాసిటీ బిల్డింగ్ వర్క్ షాప్ లు నిర్వహించబడుతున్నాయి. నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ నుండి దూరంగా పరివర్తన చెందడంలో అటువంటి సంస్థలకు మద్దతు ఇవ్వడానికి కూడా కూడా నిబంధనలు రూపొందించబడ్డాయి.

భారత ప్రభుత్వం సృజనాత్మకతను ప్రోత్సహించడానికి మరియు దేశవ్యాప్తంగా త్వరితగతిన చొచ్చుకుపోవడానికి మరియు ప్రత్యామ్నాయాల లభ్యతకు ఒక పర్యావరణ వ్యవస్థను అందించడానికి కూడా చర్యలు తీసుకుంది.

1 జూలై 2022 నుండి గుర్తించబడిన ఎస్.యూ.పి(ఖజఖ) వస్తువులపై నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి, జాతీయ మరియు రాష్ట్ర స్థాయి కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయబడతాయి. నిషేధించబడిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అక్రమ తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకం మరియు వినియోగాన్ని తనిఖీ చేయడానికి ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు ఏర్పాటు చేయబడతాయి. నిషేధించబడిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల అంతర్-రాష్ట్ర తరలింపును ఆపడానికి సరిహద్దు చెక్ పాయింట్లను ఏర్పాటు చేయాలని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలను కోరడం జరిగింది.

ప్లాస్టిక్ ముప్పును అరికట్టడంలో పౌరులకు సాధికారత కల్పించడం కొరకు అఖఅః గ్రీవెన్స్ రిడ్రెసల్ యాప్ ప్రారంభించబడింది. విస్తృత ప్రజావ్యాప్తి కొరకు, ప్రకృతి - మస్కట్ కూడా ఏప్రిల్ 5న ప్రారంభించబడింది.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ అవగాహన ప్రచారంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు మరియు స్టార్టప్‌లు, పరిశ్రమలు, కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలు, నియంత్రణ సంస్థలు, నిపుణులు, పౌర సంస్థలు, ఆర్ అండ్ డి మరియు విద్యాసంస్థలు కలిసి వచ్చాయి.

భాగస్వాములందరి సమర్థవంతమైన నిమగ్నత, సమిష్టి చర్యల ద్వారా మరియు ప్రజల ఉత్సాహవంతమైన భాగస్వామ్యం ద్వారా మాత్రమే ఈ నిషేధం తాలూకు విజయం సాధ్యపడుతుందని మంత్రిత్వ శాఖ విశ్వసిస్తోంది.

పీవీ నర్సింహారావు జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, జూన్ 28 (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరం మమత రోడ్ లోని లకారం సర్కిల్ లో గల పీవీ నర్సింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు సమర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత మాజీ ప్రధానమంత్రి, తెలుగు బిడ్డ పీవీ ని కేంద్రం విస్మరించడం బాధాకరమన్నారు.

కిష్ట పరిస్థితులలో ఉన్న దేశాన్ని ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి అభివృద్ధిలోకి తీసుకొచ్చిన పీవీ కి భారత రత్న ఇవ్వాలని అన్నారు.ప్రపంచ దేశాలకు భారత దేశ ఖ్యాతిని చాటి చెప్పిన పీవీ ని గౌరవించక పోవడం విచారకరమని అన్నారు.

పీవీ శతజయంతి సందర్భంగా ఏడాది పొడవునా వేడుకలు నిర్వహించి గౌరవించింది తెలంగాణ ప్రభుత్వమే అన్నారు.

మన మధ్య భౌతికంగా లేకపోయిన మన గుండెల్లో చిరస్థాయిగా నిలిచే గొప్ప వ్యక్తి పీవీ నర్సింహా రావు అని పేర్కొన్నారు.

ఆధునిక భారతదేశ నిర్మాత, తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నర్సింహారావు అని మంత్రి కొనియాడారు.

ప్రధానిగా పీవీ ప్రవేశపెట్టిన సంస్కరణలతో దేశం ఆర్థికంగానే కాకుండా, అణుశక్తి, విదేశాంగ విధానం, అంతర్గత భద్రత వంటి రంగాల్లో గుణాత్మక అభివృద్ధి సాధించిందని అన్నారు.

దేశ ప్రధానిగా వినూత్న విధానాలను అనుసరించి దేశ సంపదను గణనీయంగా పెంచిన పీవీ స్ఫూర్తి, తెలంగాణ ప్రభుత్వ కార్యాచరణలో ఇమిడివున్నదని అన్నారు.

సకల జనుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యాచరణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.

తెలంగాణ నాయకత్వ దార్శనికత దేశానికి దిక్సూచిగా నిలుస్తుందనే విషయాన్ని పీవీ నిరూపించారని తెలిపారు.

తెలంగాణ బిడ్డగా పీవీ అందించిన స్ఫూర్తితో ముందుకు సాగుతామని తెలిపారు.

లబ్ధిదారుల మదిలో ఏముంటుంది..? పుస్తకావిష్కరణ చేసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, జూన్ 28 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ఆవిర్భావం అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక పథకాలు.. వాటి అమలు తీరు తెన్నెల పై తెలంగాణ అభిమాని, రచయిత ఇందూరు శ్రీ కృష్ణమా చారి రచించిన టిఆర్ఎస్ పాలిత తెలంగాణ లబ్ధిదారుల మదిలో ఏముంటుంది.. ? అనే పుస్తకాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం వీడియోస్ కాలనీ లోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.

స్వాతంత్ర్యానికి పూర్వం తెలంగాణ ప్రాంతం నైజాం నవాబు పాలనలో ఉన్న అంశాలను నాటి నుండి క్షుణ్ణంగా వివరించడం జరిగిందని రచయిత కృష్ణమా చారి వివరించారు.

కోటి హృదయాల్లో ఉద్యమ జ్వాలను రగిల్చి స్వరాష్ట్రం ప్రాముఖ్యతను ప్రతి పౌరుడు ఆలోచించుకునే విధంగా ప్రతి ఒక్కరిని చైతన్యపరిచి రాష్ట్రాన్ని సాధించుక పోవడం ఎవరికైనా సాధ్యమా అని అన్నారు.

రాష్ట్ర ఆవిర్భావం అనంతరం పాలన క్రమంలో ఎన్నో పథకాల ద్వారా లబ్ధిదారుల మదిలో టిఆర్ఎస్ పాలన పట్ల ఏలాంటి అభిప్రాయం కృతజ్ఞతా భావంతో ఉన్నారో అంచనావేసి వివరణాత్మంగా ఈ పుస్తకంలో ప్రస్తావించినట్లు పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి పేదల సంక్షేమమే తన బాధ్యతగా తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, నాటి ఉద్యమ సారథి నేతృత్వంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.

కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్ కమర్తపు మురళి, నాయకులు ఆర్జేసీ కృష్ణ, తదితరులు ఉన్నారు.

కర్నూలు జిల్లాలో పోలీసుల బదిలీలు.. 223 మంది సిబ్బందికి స్థాన చలనం!

అమరావతి, జూన్ 28: కర్నూలు జిల్లాలో భారీగా పోలీసుల బదిలీలు జరిగాయి. పోలీసుల బదిలీల ప్రక్రియను పారదర్శకంగా పూర్తిచేశామని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. ఖాళీలకు అనుగుణంగా పోలీసుస్టేషన్ లను ఎంపిక చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లు, ఆయా విభాగాల్లో ఒకే చోట 5 సంవత్సరాలు పూర్తి చేస్తుకున్న కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ స్థాయి వరకు ఉన్న పోలీస్ సిబ్బందికి ఎస్పీ సిద్ధార్థ కౌశల్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ప్రసాద్ తో కలిసి మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ చేపట్టారు.వివిధ పోలీస్ స్టేషన్ లు, ఆయా విభాగాలలోని ఖాళీల వివరాలను వ్యాస్ ఆడిటోరియం వెలుపల అతికించి సిబ్బంది సులువుగా ఎంపిక చేసుకునే విధంగా కౌన్సెలింగ్ నిర్వహించి బదిలీ ప్రక్రియను ఈజీగా నిర్వహించారు. ఒక్కొక్కరిని పిలిచి ఇదివరకు పనిచేసిన సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్, సొంత మండలం కాకుండా మిగిలిన పోలీస్ స్టేషన్ లలో ఉన్న ఖాళీల ఆధారంగా ప్రోజెక్టర్ లలో చూపించి వారు కోరుకున్న చోటికి బదిలీ చేశారు.

ఈ సంధర్భంగా ఎస్పీ కౌశల్ మాట్లాడుతూ.. ప్రతి శుక్రవారం పోలీసుల సమస్యలపై పోలీసు గ్రీవెన్స్ డే నిర్వహిస్తామన్నారు. సిబ్బంది నేరుగా వచ్చి జిల్లా ఎస్పీని కలిసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చన్నారు. ఏమైనా మెడికల్ సంబంధిత సమస్యలుంటే గవర్నమెంట్ మెడికల్ ఆఫీసర్ తో కమిటీ ఏర్పాటు చేసి నిజ నిర్ధారణ చేసుకుని వాటికి పరిష్కారం చూపుతామన్నారు.

జర్నలిస్టులపై వృత్తి పన్ను భారాన్ని రద్దు చేయాలి

అమరావతి, జూన్ 28: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జర్నలిస్ట్ వృత్తిలో ఉన్న వారిపై వృత్తిపన్ను మోపడాన్ని నిరసిస్తూ స్థానిక సబ్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ డివిజన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షుడు తేళ్ల రవీంద్ర బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నడూ లేనివిధంగా జర్నలిస్టులపై వృత్తి పని భారాన్ని మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రతుకు భారమై జీవించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులపై మోపిన వృత్తి పన్ను భారాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య బీమా, జీవిత బీమా సౌకర్యాలను కల్పించాలన్నారు. వీటితో పాటు అక్రెడిటేషన్ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కనపర్తి రత్నాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టులపై నిర్లక్ష్య, ఉదాసీన దోరనితో వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ దోరణి ఇప్పటికైనా మార్చుకోవాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. సమస్యల పరిష్కారంతో పాటు మీడియా అకాడమీ ఏర్పాటు చేసి జర్నలిస్టుల సంక్షేమానికి నిధులు మంజూరు చేయాలన్నారు. జర్నలిస్టులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఫెడరేషన్ నాయకుడు ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా అమలు చేయని జర్నలిస్టుల వృత్తి పన్నును రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో అమలుచేయడం శోచనీయమన్నారు. జర్నలిస్టుల వృతిరేక ప్రభుత్వంగా పాత్రికేయులు భావిస్తున్నారని ఈ వైఖరిని వెంటనే మార్చుకోవాలని కోరారు. వృత్తి పన్నును ప్రభుత్వం రద్దు చేయనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. తొలుత సబ్ కలెక్టర్ కార్యాలయం డివిజనల్ పరిపాలనా అధికారి పెంచల్ ప్రభాకర్ కు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షులు అంబటి శ్యామ్ సాగర్, నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు బచ్చు సురేష్ బాబు, ఎస్ ఎస్ జహీర్, గుమ్మడి ప్రకాశరావు, అచ్యుత సాంబశివరావు, వి లక్ష్మణ్, శ్రీకాంత్, కరేటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు, తీవ్రమవుతున్న డీజిల్ కొరత..

హైదరాబాద్, జూన్ 28:తెలంగాణలో రోజు రోజుకూ ఇంధన కొరత తీవ్రమవుతోంది. ప్రత్యేకించి డీజిల్‌కు తీవ్ర కొరత ఏర్పడుతోంది. రాష్ట్రంలో నోస్టాక్ బోర్డు పెడుతున్న పెట్రోల్ బంకుల సంఖ్య రోజు రోజుకూ పె రుగుతోంది. హైదరాబాద్‌తోపాటు రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం తదితర జిల్లాల్లో పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు పెట్టడం రివాజుగా మారింది. దీంతో ఏ పెట్రోల్ బంకులో ఎప్పుడు పెట్రోల్ ఉంటుందో, అయిపోతుందో తెలియని అయోమయ పరిస్థితి వాహనదారుల్లో నెలకొని ఉంది. పెట్రోలియం సంస్థలు పెట్రోల్ బంకులకు క్రెడిట్ ఇండెంట్‌ను రద్దు చేయడమంతో కొరత కు కారణంగా తెలుస్తోంది.

పెట్రోల్ బంకుల యజమానులు రోజూ 20వేల లీటర్ల వరకు ఇండెంట్ పెడితే చమురు సంస్థలు కేవ

నేడు రుద్రవరంలో ఉచిత కంటి వైద్య శిభిరం

రాజన్న సిరిసిల్ల, జూన్ 28 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో బుధవారం వరకు కమ్యూనిటీ హాల్ లో కొదురుపాక బి సీఎం కంటి దావఖాన వారు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 3 గంటల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ రాంరెడ్డి తెలిపారు. మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం కరపత్రంను ఆవిష్కరణ రుద్రవరం ఆర్ అండ్ ఆర్ కాలనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రెడ్డి రామ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గాలి పెల్లి సువర్ణ, స్వామి, ఉప సర్పంచ్ తాడెం శ్రీనివాస్, వార్డు సభ్యులు మహేష్, నరసయ్య, కనకరాజు, లావణ్య, తిరుపతి, స్వప్న, హరికృష్ణ, పావని, కనకయ్య పాల్గొన్నారు.

హైదరాబాద్లో మేరీ క్లైర్ పారిస్ 3 కొత్త సెలూన్ల ప్రారంభం

హైదరాబాద్, జూన్ 28:మేరీ క్లైర్ ప్యారిస్ సెలూన్ వెల్‌నెస్ గచ్చిబౌలి, మణికొండ కూకట్‌పల్లిలో 3 కొత్త సెలూన్‌లను ప్రారంభించడంతో హైదరాబాద్‌లో తన ఉనికిని విస్తరించింది. ఫ్రెంచ్ లైఫ్‌స్టైల్ బ్రాండ్ ప్రస్తుతం 5 సెలూన్‌లను హై స్ట్రీట్ జోన్‌లలో మరియు నగరంలోని ప్రీమియం రిటైల్ హబ్‌లలో కలిగి ఉంది. మేరీ క్లైర్ ప్యారిస్ సెలూన్ చాలా సంవత్సరాలుగా 50,000 మందికి పైగా సంతోషకరమైన పోషకుల హృదయాలను గెలుచుకుంది, వారు క్రమం తప్పకుండా సెలూన్‌లను సందర్శిస్తారు. పాకెట్-ఫ్రెండ్లీ ధరలలో అత్యుత్తమ సేవలను సంస్థ అందిస్తుందని మేరీ క్లైర్ సెలూన్ వెల్‌నెస్ ఇండియా డైరెక్టర్ వందనా భరద్వాజ్ లాంచ్‌ను ప్రకటించిన సందర్భంగా తెలిపారు. "హైదరాబాద్‌లో 3 కొత్త మేరీ క్లైర్ సెలూన్ ఉ వెల్‌నెస్ సెంటర్‌లను ప్రారంభించడం మాకు చాలా ఆనందంగా ఉంది. దీనితో, మేము ఇప్పుడు నగరంలో 8 ఆపరేషనల్ సెలూన్‌లను కలిగి ఉన్నాము, ఇవి విస్తృత శ్రేణి ప్రత్యేక హై-ఎండ్ సేవలను అందిస్తాయి. మేరీ క్లైర్‌కు హైదరాబాద్ అత్యంత ఆశాజనకమైన మార్కెట్‌లలో ఒకటి మరియు ఇక్కడ కస్టమర్‌లు అత్యుత్తమ సౌందర్య సాధనాల వైపు మొగ్గు చూపుతున్నట్లు మేము గుర్తించాము. అద్భుతమైన అనుభవాలను స్థిరంగా అందించడం ద్వారా మేము ఈ మార్కెట్‌లో వారి డిమాండ్‌లకు ముందస్తుగా ప్రతిస్పందిస్తాము".యునిసెక్స్ సలోన్ చైన్ ప్యారిస్ సంస్కృతిని అనుసరిస్తుంది, పారిస్‌లోని మేరీ క్లైర్ యొక్క కళాత్మక బృందం విభిన్న రంగులు లైట్లతో వాతావరణాన్ని చాలా ప్రకాశవంతంగా చేస్తుంది. అద్భుతమైన పరిశుభ్రత పద్ధతులు, ప్రీమియం ఫ్యాషన్ సేవలు మరియు వృత్తిపరంగా శిక్షణ పొందిన సౌందర్య నిపుణులు ఉన్నారు. ప్రతిభావంతులైన హెయిర్ స్టైలిస్ట్‌లు వృత్తిపరంగా శిక్షణ పొందిన బ్యూటీ ఎక్స్‌పర్ట్‌లు మీ ట్రీస్, స్కిన్ బాడీకి ట్రీట్ చేస్తారు, తద్వారా మీరు గొప్ప అనుభూతిని పొందుతారు. గెస్ట్‌లు బ్రైడ్‌లు, పిన్ కర్ల్స్ మరియు ఫ్యాన్సీ హెయిర్ అప్‌డోస్ వంటి సృజనాత్మక స్టైలింగ్ టెక్నిక్‌ల నుండి కూడా ఎంచుకోవచ్చు. కొన్ని ప్రసిద్ధ చికిత్సలు అన్ని రకాల చర్మ రకాలకు యాంటీ-కాలుష్య ఫేస్ థెరపీని కలిగి ఉంటాయి, ఇక్కడ సహజమైన మొక్కల పదార్థాలు ముఖాన్ని శుభ్రపరచడానికి మరియు శుద్ధి చేయడానికి ఉపయోగిస్తారు. మరొక సిగ్నేచర్ ట్రీట్‌మెంట్ అనేది మహిళలకు హాట్ స్టోన్ థెరపీ, ఇందులో ఫ్లాట్ స్టోన్‌లను వేడి చేసి మెడ లేదా వెనుక భాగంలో కావలసిన పాయింట్‌లపై ఉంచుతారు. దీంతో నరాలు రిలాక్స్ అయ్యి శరీరం శక్తివంతంగా మారుతుందని డైరెక్టర్ వందనా భరద్వాజ్ తాము విడుదల చేసిన ప్రకటనలో వివరించారు.

తెలంగాణ సారస్వత పరిషత్తు
హైదరాబాద్
ఆహ్వానం

మహబూబ్ నగర్ జిల్లా ఉత్సవం

తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, సాహిత్యం మొదలైన అంశాలపై వెలువరిస్తున్న సమగ్ర గ్రంథాల పరంపరలో

'మహబూబ్ నగర్ జిల్లా సమగ్ర స్వరూపం' గ్రంథావిష్కరణ

" పాలమూరు వైభవం " కవిసమ్మేళనం

ముఖ్యఅతిథి : డా. వి. శ్రీనివాస్ గౌడ్ గారు
తెలంగాణ సాంస్కృతిక పర్యాటక, ఆబ్కారీ శాఖామాత్యులు

సభాధ్యక్షులు : ఆచార్య ఎల్లూరి శివారెడ్డి గారు
తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు

విశిష్ట అతిథులు : శ్రీమతి స్వర్ణ సుధాకర్ రెడ్డి గారు
జిల్లా పరిషత్ అధ్యక్షులు

శ్రీ జూలూరి గౌరీశంకర్ గారు
అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమీ

శ్రీ రాజేశ్వర్ గౌడ్ గారు
జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు

ఆత్మీయ అతిథులు: శ్రీ వి. మనోహర్ రెడ్డి గారు
అధ్యక్షులు జిల్లా కళాకారుల సంస్థ

డా. భీంపల్లి శ్రీకాంత్ గారు
ప్రముఖ కవి, విమర్శకులు

శ్రీ కోట్ల వెంకటేశ్వరరెడ్డి గారు
కాళోజీ పురస్కార గ్రహీత

తేది & సమయం : 2022 జూలై 3, ఆదివారం ఉదయం 10 గంటలకు
వేదిక : జిల్లా పరిషత్ హాలు, మహబూబ్‌నగర్

ఉత్సవానికి తప్పక విచ్చేయాలని కోరుతూ సాదరంగా ఆహ్వానిస్తున్నాం.

డా. జుర్రు చెన్నయ్య
ప్రధాన కార్యదర్శి

తిరుపతి కోర్టుకు హాజరైన మోహన్‌బాబు.. 2019లో ఎన్నికల కోడ్ ధిక్కరణ కేసుపై విచారణ!

తిరుపతి,జూన్ 28: : 2019లో అనుమతిలేకుండా రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించిన కేసుకు సంబంధించిన విచారణ నిమిత్తం ప్రముఖ సినీనటుడు, విద్యానికేతన్ విద్యాసంస్థల అధినేత మోహన్‌బాబు మంగళవారం స్థానిక కోర్టుకు హాజరయ్యారు. ఆయన వెంట మా అధ్యక్షుడు మంచు విష్ణు, నటుడు మనోజ్ కుమార్ పెద్ద సంఖ్యలో అభిమాన ులు, విద్యార్థులు తరలివచ్చారు. కాగా ఈ కేసు విచారణను వచ్చే సెప్టెంబర్ 30వ తేదికి వాయిదా వేస్తున్నట్టు న్యాయస్థానం ప్రకటించింది. 2019 మార్చి 22న అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఫీజు రీఇంబర్స్ మెంట్ చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ మోహన్‌బాబు, ఆయన కుమారులు విష్ణు, మనోజ్, విద్యాసంస్థల పరిపాలనాధికారి తులసీనాయుడు, పిఆర్ఓ సతీష్ తదితరులతో కలిసి తిరుపతి - మదనపల్లె రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.అప్పుడు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కోడ్ ఉల్లంఘించారని, అనుమతిలేకుండా నిరసన కార్యక్రమం చేపట్టారని, వాహనదారులకు ఇబ్బంది కలిగించారనే ఆరోపణలపై చంద్రగిరి పోలీసులు వారిపై 341, 171(ఎఫ్), పోలీసు యాక్ట్ 290 కింద వారిపై కేసులు నమోదు చేసారు. ఆ కేసు విచారణలో భాగంగా మంగళవారం మోహన్‌బాబు, కుమారులు విష్ణు, మనోజ్ లతో కలిసి స్థానిక కోర్టుకు హాజరయ్యారు. సమీపంలోని ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద నుంచి కాలినడకన కోర్టు వద్దకు చరుకున్నారు. దీంతో మోహన్‌బాబు అభిమానులు, విద్యాసంస్థ విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో కోర్టు ప్రాంగణం క్రిక్కిరిసి పోయింది. బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌తో పాటు కొందరు వైసిపి నాయకులు కోర్టు ఆవరణకు వచ్చి మోహన్‌బాబుకు సంఘీభావం తెలిపారు. కాగా న్యాయస్థానం కేసును సెప్టెంబర్ 30వ తేదికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. కోర్టు వద్ద మోహన్‌బాబు మీడియాతోమాట్లాడుతూ "సమన్లు రాకున్నా న్యాయమూర్తి పిలిచారని కోర్టుకు వచ్చాను. న్యాయమూర్తి సమక్షంలో సమన్ల పేపర్‌పై సంతకం పెట్టాను. విచారణ వాయిదా వేసారు. ఇంతకుమించి ఏం మాట్లాడినా తప్పు అవుతుంది. " అని అన్నారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు ఆర్థిక సాయం : మేయర్ విజయలక్ష్మి

హైదరాబాద్, జూన్ 28: దేశంలోనే ఎక్కడా లేని విధంగా పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్న ఘనత.. టీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు.

మంగళవారం బంజారాహిల్స్ డివిజన్‌కు చెందిన పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మేయర్ విజయలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ఒకవైపు రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేస్తున్న ప్రభుత్వం, రెండోవైపున పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారికి అండగా నిలుస్తోందన్నారు.

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కావొద్దనే సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

సుమిత్ర శ్రీ ఓకేషనల్ జూనియర్ కళాశాల విజయకేతనం

-ఎల్ఎం అండ్ డీటీ(డైరీ) స్టేట్ మొదటి ర్యాంక్ తో ప్రవళిక

రాజన్న సిరిసిల్ల, జూన్ 28 (నేటి నిజం ప్రతినిధి): ఇంటర్మీడియట్ ఫలితాలలో వేములవాడ సుమిత్ర శ్రీ ఓకేషనల్ జూనియర్ కళాశాల విజయకే తనం ఎగురవేసింది. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు పాసైన సందర్భంగా కళాశాల యాజమాన్యం టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మెరుగైన విద్యను భోదించడంలో వేములవాడ సుమిత్ర శ్రీ ఓకేషనల్ జూనియర్ కళాశాలకు ఎవరు సాటిలేరని అన్నారు.

ఫిజియోథెరపీలో కోర్సులో హిందు అనే విద్యార్థిని 483 మార్కులు సాధించారని అన్నారు. స్టేట్ లో మూడో స్థానంలో నిలిచిందన్నారు. 979 మార్కులు సాధించి ఎల్ఎం అండ్ డీటీ(డైరీ) స్టేట్ మొదటి ర్యాంక్ లో ప్రవళిక నిలిచిందన్నారు. నాణ్యమైన విద్యను బోధించడంలో సుమిత్ర ఒకేషనల్ కళాశాలకు ఎవరు సాటిలేరని అన్నారు. విద్యార్థినీ విద్యార్థుల బంగారు ఉజ్వల భవిష్యత్తు కోసం సుమిత్ర శ్రీ ఒకేషనల్ కళాశాలలో చేర్పించాలని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ చంద్ర శేఖర్, కరస్పాండెంట్ మడ్డి స్వప్న,ప్రిన్సిపాల్ పర్లపల్లి రాజు, గోపి గౌడ్, మల్లీశ్వరి, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మాటల కంటే ..చేతలకే ప్రాధాన్యమిచ్చిన మేధావి పీవీ - చంద్రబాబు

అమరావతి, జూన్ 28: నేడు పీవీ నరసింహరావు 101వ జయంతి. ఈ సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కూడా పీవీని స్మరించుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భూసంస్కరణలు అమలు చేశారని, ప్రధానిగా ఆర్థిక సరళీకరణ విధానాల ద్వారా దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించారని కొనియాడారు. మాటల కన్నా చేతలకే ప్రాధాన్యమిచ్చిన మేధావి పీవీ నరసింహారావు అంటూ చంద్రబాబు కీర్తించారు. తెలుగు వెలుగు పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆ బహుముఖ ప్రజ్ఞాశాలి దేశసేవను స్మరించుకుంటూ ఆయన స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు టీడీపీ ఆఫీసులో పీవీ చిత్రపటానికి చంద్రబాబు పుష్పాంజలి ఘటించారు.

సలాసర్ టెక్నో ఇంజినీరింగ్ లిమిటెడ్ రూ. 200 కోట్ల వరకు నిధులను సమీకరించనుంది

హైదరాబాద్, జూన్ 28:వివిధ మార్గాల ద్వారా రూ. 200 కోట్ల మూలధనాన్ని సమీకరించాలని యోచిస్తున్నట్లు సలాసర్ టెక్నో ఇంజినీరింగ్ లిమిటెడ్ ఎక్స్ఛేంజీలకు తెలియజేసింది. "ప్రిఫరెన్షియల్ అలాట్‌మెంట్ మరియు/లేదా QIP, FCCB, ADR ల ఇష్యూల ద్వారా మొత్తం రూ. 200 కోట్ల వరకు ఈక్విటీ షేర్లను జారీ చేయడం మరియు కేటాయించడం ద్వారా లేదా ప్రస్తుతం ఉన్న వాటాదారులకు సరైన ప్రాతిపదికన లేదా వాటి కలయికలో నిధుల సమీకరణకు బోర్డు ఆమోదం తెలిపింది," అని పేర్కొంది. ఇందుకు సంబంధించి నిధుల సమీకరణ కమిటీని ఏర్పాటు చేసే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. ఈ నిధి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విడతల్లో సమీకరించబడుతుందని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది.అదనంగా, కంపెనీ ఈక్విటీ షేర్ల సబ్-డివిజన్/స్ప్లిట్‌ని నిర్ణయించే ఉద్దేశ్యంతో పాటు, ప్రతి ఈక్విటీ షేరును విభజించడం/పంచడం కోసం వాటాదారుల అర్హతను నిర్ణయించడం కోసం 28 జూన్, 2022 మంగళవారం రికార్డ్ డేట్‌గా నిర్ణయించింది. ఒక్కొక్క దాని ముఖ విలువ రూ. 10. స్టాక్ స్ప్లిట్ 10:1 నిష్పత్తిలో ఉంటుంది; ఒక్కొక్కటి రూ. 1 ముఖ విలువ కలిగిన 10 ఈక్విటీ షేర్లు, పూర్తిగా చెల్లించబడ్డాయి. ఇంకా, అధీకృత మూలధనాన్ని 31.50 కోట్ల నుండి 35 కోట్లకు పెంచడానికి డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది.

పీవీ నరసింహారావుకు నివాళులు అర్పించిన మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, జూన్ 28:: ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడిన బహుముఖ ప్రజ్ఞశాలి, సంస్కరణలకు ఆద్యుడు దిగవంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పీవీ జయంతి సందర్భంగా హనుమకొండలో ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..పీవీ హంగు, ఆర్భాటాలు లేని సాదా సీదా సహజ నాయకుడు. తన భూములను పేదలకు పంచి నాడు ఉమ్మడి రాష్ట్రంలో భూ సంస్కరణలకు బీజం వేసిన భూ ధాత అని ప్రశంసించారు. పీవీ పుట్టిన లక్నెపల్లి, పెరిగిన వనీగర గ్రామాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు.

ఇప్పటికే, నేను, మంత్రి శ్రీనివాస్ గౌడ్ కలిసి లక్నేపల్లి ని సందర్శించామన్నారు. కేంద్ర ప్రభుత్వం పీవీని పట్టించుకోకపోయినా తెలంగాణ ప్రభుత్వం ప్రపంచంలోని 50 దేశాలలో పీవీ శతజయంతి ఉత్సవాలను నిర్వహించిందన్నారు. పీవీకి భారత రత్న ఇవ్వాలని, వారి చిత్ర పటాన్ని పార్లమెంటులో పెట్టాలని సీఎం కేసీఆర్ కేంద్రాన్ని కోరారని ఆయన తెలిపారు. అలాగే పీవీకి భారతరత్న ఇవ్వాలని మంత్రి డిమాండ్ చేశారు.

సెయింట్ లూయిస్‌లో వైభవంగా శ్రీవారి కల్యాణం

తిరుపతి, జూన్ 28: అమెరికాలోని వివిధ నగరాల్లో వరుసగా శ్రీనివాస కల్యాణాలను టీటీడీ వైభవంగా నిర్వహిస్తున్నది. అమెరికాలో స్థిరపడిన హిందువులకు శ్రీవేంకటేశ్వరుడి కల్యాణాన్ని తిలకించే భాగ్యం కలిగించేందుకు టీటీడీ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఈ క్రమంలో సెయింట్ లూయిస్ నగరంలో భారత కాలమానం ప్రకారం మంగళవారం తెల్లవారుజామున వైభవోపేతంగా నిర్వహించారు. ది హిందూ టెంపుల్ ఆఫ్ సెయింట్ లూయిస్‌లో శ్రీవారి కల్యాణ వేడుక కన్నుల పండువగా జరిగింది.

అద్భుతంగా అలంకరించిన వేదిక పై తిరుమల తిరుపతి దేవస్థానముల అర్చక స్వాములు.. స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వేంచేపు చేశారు. మంగళ వాయిద్యాలు, భక్తి సంగీత గానం నడుమ శాస్త్రోక్తంగా, వేద మంత్రాలతో అద్భుతంగా ఈ వేడుక నిర్వహించారు. వేలాది మంది భక్తులు శ్రీవారి కళ్యాణ వేడుక చూసి తరించారు. కళ్యాణం అనంతరం భక్తుల నృత్య ప్రదర్శనల నడుమ గరుడ వాహన సేవ కన్నుల పండువగా నిర్వహించారు.

టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు, ఏఈఓ వెంకటేశ్వర్లు , ఎస్వీబీసీ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి, ఏపీ ఎన్నార్టీ చైర్మన్ మేడపాటి వెంకట్, నార్త్ అమెరికాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి రత్నాకర్, నాటా ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి కొరిశపాటి తదితరులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. సెయింట్ లూయిస్ వాస్తవ్యులు తాటిపర్తి గోపాల్ రెడ్డి, పమ్మి సుబ్బారెడ్డి, ది హిందూ టెంపుల్ ఆఫ్ సెయింట్ లూయిస్ ధర్మకర్తల మండలి చైర్మన్ రజనీకాంత్ గంగవరపు, అధ్యక్షురాలు శ్రీమతి రాజ్యలక్ష్మి నాయుడు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల సహకారంలో స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఇంటర్ ప్రథమ, ద్వితియ సంవత్సర ఫలితాల్లో 'ఆల్ఫోర్స్' జయకేతనం

-రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులతో మొదటి స్థానం
-ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి

కరీంనగర్ , జూన్ 28(నేటినిజం ప్రతినిధి): రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులతో ఇంటర్ ప్రథమ, ద్వీతియ సంవత్సర ఫలితాల్లో అన్ని విభాగాల్లో " అల్ఫోర్స్ " జయకేతనం ఎగురవేయడంతో కరీంనగర్ వావిలాలపల్లిలోని ఆల్ఫోర్స్ టైనిటా ప్రాంగణంలో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలకు చెందిన వివిధ విభాగాల విద్యార్థిని, విద్యార్థులు తెలంగాణ రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులను సాధించడంతో రాష్ట్రస్థాయిలో ఆల్ఫోర్స్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు. పటిష్టమైన ప్రణాళికతో వివిధ అంశాలను భోదిస్తూ ఘన విజయాలు నమోదు చేయడంలో ఇతర విద్యాసంస్థలకు ధీటుగా నిలుస్తున్నదన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన వారిలో సీనియర్ ఇంటర్మీడియట్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు ఇ నవ్యశ్రీ 994 మార్కులతో స్టేట్ ఫస్ట్ మార్క్ సాధించదన్నారు. రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించిందన్నారు. యమ్. ప్రవళిక 993, వి.హిమశ్రీ 993, వీ . సరస్సిజ 993 మార్కులు సాధించారన్నారు. 28 మంది విద్యార్థులు 990 ఆపైన మార్కులు సాధించారని తెలిపారు . అదే విధంగా సీనియర్ ఇంటర్మీడియట్ బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను వీ అర్చన 993 మార్కులతో స్టేట్ ఫస్ట్ మార్క్ 12 సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు.

డి. నిలిషా 1991, కె హారిక 991 మార్కులు సాధించారని చెప్పారు. సీనియర్ ఇంటర్మీడియట్ ఎంఈసి విభాగంలోను 1000 మార్కులకు గాను జి.శ్రీ చక్రిత 986 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. సీఈసీ విభాగంలో బి శ్రీజ 974 మార్కులు సాధించినదని తెలిపారు. జూనియర్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను డి తేజశ్రీ 467, కె.ఐశ్వర్య 467, పి.లక్ష్మి ప్రసన్న 467, ఎస్ చరిష్మా 467, టి శ్రీజ 467, ఏ మనిషా 467, టి స్ఫూర్తి 467, జి వినిత 467, సిహెచ్ శ్రీముఖి 467, వై.అన్విత 467, ఆర్ శ్రీమన్య 467, అక్షయ 467, ఏ చందన 467, ఎస్ శృతి 467, పి వైష్ణవిలు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారని అన్నారు. 74 మంది విద్యార్థులు 466పై మార్కులు సాధించి నూతన చరిత్రను సృష్టించారని తెలిపారు. బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను బి శ్రీనది 437, ఏ శ్రీవాణి 437, డి సమగ్న 437, సయ్యద్మోహన్బిరోదోవ్ ॥ 437 మార్కులతో ఉత్తమ స్థానంలో నిలిచారని అన్నారు. 13 మంది విద్యార్థులు 436పై మార్కులు సాధించారని తెలిపారు. ఎంఈసి విభాగంలో 500 మార్కులకు గాను ఏ శ్రీణ 495, కె.హరిణి 494, జి.దివ్యాన్స్ 494 మార్కులు సాధించారని తెలిపారు. సీఈసీ విభాగంలో పి.శివాని 493 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమర్యాంకు సాధించిందన్నారు. 4 గురు విద్యార్థులు 491కి పైగా మార్కులు సాధించారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షలతో పాటు ఎల్ ఈసీలో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఘన విజయం సాధించిందన్నారు. రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిన అత్యుత్తమ మార్కులు సాధించిన విజేతలకు పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ , అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో రేకుర్తి మైనార్టీ కళాశాల విద్యార్థినిల ప్రభంజనం

కరీంనగర్ , జూన్ 28(నేటినిజం ప్రతినిధి): ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రేకుర్తి మైనార్టీ గురుకుల ఆశ్రమ జూనియర్ కళాశాలకు మార్కులతో మొదటి సంవత్సర యంపిసి విభాగంలో సానియా 464/470, అర్షియా అంజూమ్ బైపీసీ మొదటి సంవత్సరం 432/440.. ఇంటర్ రెండవ సంవత్సర ఎంపీసీ విభాగంలో యాస్మిన్ ఫర్హా971/1000 మార్కులు, బైపీసీ విభాగంలో942/1000 మార్కులు సాధించారు. క్లాస్ ల వారీగా ఎంపీసీ మొదటి సంవత్సరం లో 84%, రెండవ సంవత్సరం లో 92%, బైపీసీ మొదటి సంవత్సరం లో 84%, రెండవ సంవత్సరం లో 95% ఉత్తిర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మోనిక సోనీ వెల్లడించారు. ఈ స్థాయిలో ఫలితాలు రావడానికి అధ్యాపకులు అందరూ సమిష్టిగా కృషి చేశారని చెప్పారు. కళాశాల నుండి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులందరికీ, వారి తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ మోనిక సోనీ..పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.